సమయం, నమ్మకం, గౌరవం...
ఇవి ఒక రకం పక్షులు...
ఎగిరిపోతే మళ్ళీ అదే
చెట్టు మీదకి ఎప్పటికీ తిరిగి
రావు...!

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అనంతపురం | సంచిక : 276 | బుధవారం 15 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# అంబేద్కర్ ఆశయాలే మా లక్ష్యాలు



- ఎస్సీ, ఎస్టీలకు పదేండ్లలో దక్కని అవకాశాలు కల్పించాం
- దళితున్ని అధ్యక్షా అనాల్సి వస్తుందని కొందరు అసెంబ్లీకే రావడంలేదు
- బీజేపీ ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం
- అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**హైదరాబాద్-సూర్య వాస్తవం:** "రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించడమేలానో నిరూపించింది బీఆర్.అంబేద్కర్.ఒకరు దేశానికి స్వాతంత్ర్యం తీసుకొస్తే మరొకరు రాజ్యాంగాన్ని రూపొందించి అణగారిన వర్గాలకు దిక్సూచిగా నిలిచారు. గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అంబేద్కర్ పాత్ర అంతే ఉంది. ఇద్దరు ఈ దేశానికి రెండు కండ్లు. నేడు ప్రపంచం అంబేద్కర్ ఆలోచనలను అనుసరిస్తోంది. ఆయన ఆశయాలతో మా ప్రభుత్వ లక్ష్యాలు" అని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు, బలహీన వర్గాలే ముఖ్య పాత్ర పోషించాయన్నారు. పాటతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దర్, జయ జయహే తెలంగాణ గీతాన్ని రాసిన అందేశ్రీ పాత్రలను మరిచిపోతారని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందని నొక్కి చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత జరిగిన పదేండ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీలకు దక్కని ఎన్నో అవకాశాలు రెండేండ్లలో కల్పించామని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రితో పాటు ఐదుగురికి మంత్రి వర్గంలో స్థానం కల్పించామన్నారు. స్పీకర్‌గా, ఎమ్మెల్సీలుగా, విప్‌లుగా, కార్పొరేషన్ చైర్మెన్లుగా పదవులు దక్కాయని వివరించారు. దళిత బిడ్డ స్పీకర్‌గా ఉన్నారని అసెంబ్లీకి రాకుండా కొందరు అవమానిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రులుగా దళితులు ఉండొద్దా అని సీఎం ప్రశ్నించారు. దళితులను అవమానపర్చిన వారే ఒకసారి మైక్ ఇవ్వండి అని అడిగేలా ఈ ప్రభుత్వం చేసిందని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు చేరువైన అభివృద్ధి, సంక్షేమం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు 40 శాతం, డైట్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిది. కులాల అంతరం తొలగిపోవాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. పేదలకు విద్య అందాలన్న అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. నాణ్యమైన విద్య అందించాలన్న ఆశయంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను తీసుకొస్తున్నాం. పేదలకిచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లల్లో ఎక్కువగా దళితులు, గిరిజనులే ఉన్నారు. 67 వేల ఉద్యోగాలిచ్చాం. అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించాయి. మేం నిరంతరం పనిచేస్తుంటే.. వెనక నుంచి కొందరు కుట్రలు చేసి, గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని ఆ గోతిలోనే పాతిపెట్టే పని ప్రజలే చేయాలి. పదేండ్ల విధ్వంసాన్ని సరిచేస్తూ ముందుకెళుతున్నాం. పెద్ద పెద్ద ప్రసంగాలు చేసిన నాయకులు ఒక్కసారైనా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారా ఆలోచించండి. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంలో కలిసి రండి" అని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఆదేశాలు పాటించినందుకు దక్షిణాది మూల్యం చెల్లిస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

**డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం**

బీజేపీ ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం సీట్లు పెంపును విరమించుకోవాలని కేంద్రానికి సూచించారు. ఈ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న వారికి డీలిమిటేషన్ వల్ల జరిగే నష్టం తెలియక పోవడం శోచనీయమన్నారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్ బిల్లును సైతం ఆమోదింపజేసే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహనీయున్ని ఇటీవల కొందరు పార్లమెంట్‌లో అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాంటి వారందరం ఆయన కల్పించిన హక్కులతోనే ఎదిగామని గుర్తు చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలందరికీ విద్య అందాలనే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరామ్, కార్పొరేషన్ చైర్మెన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన దళిత, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# హార్ముజ్‌లో ఉద్రిక్తత

టెహ్రాన్: ఇరాన్‌తో సంబంధమున్న నౌకల ప్రయాణాన్ని అడ్డుకోవాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఆదేశాలు అమలులోకి రావడంతో హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తత నెలకొంది. మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక కదలికలు పెరిగాయి. అమెరికా యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ ట్రిపోలీ సోమవారం రాత్రి చడీచప్పుడు కాకుండా అరేబియా సముద్రం మీదుగా హార్ముజ్ జలసంధి సమీపంలో మోహరించింది. ఈ నౌకలో ఎఫ్-35బీ యుద్ధ విమానాలు, ఎంవీ-22 సైనిక రవాణా-కార్గో విమానాలు, హెలికాప్టర్లు ఉన్నాయి. అంతేకాదూ ఇది ఇరవైకి పైగా ఎఫ్-35బీ యుద్ధ విమానాలకు మద్దతు ఇస్తుంది. ఇరాన్ నౌకలను అడ్డుకోవాలంటూ ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన తర్వాత అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) రంగంలోకి దిగింది. ఇరాన్ ఓడరేవులు, తీర ప్రాంతాలకు రాకపోకలు సాగించే నౌకలను అడ్డుకుంటోంది. అరేబియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో కూడా ఇదే పరిస్థితి కన్పిస్తోంది.

**అమెరికా సన్నాహాలు**

హార్ముజ్ జలసంధి పరిసరాలలోని వ్యూహాత్మక ప్రదేశాల వద్ద అమెరికా పదిహేను యుద్ధ నౌకలను మోహరించింది. ఇరాన్ తీర ప్రాంతంలో నౌకలను మోహరిస్తే దాడులు జరగవచ్చునన్న అనుమానంతో అమెరికా దళాలు వ్యూహాత్మక ప్రదేశాలను ఎంచుకున్నాయి. జలసంధికి రెండు వైపులా నౌకలను అడ్డుకునే విషయంపై అమెరికా నౌకాదళం దృష్టి సారించింది. జలసంధి మూసివేతను ఉల్లంఘించే ఓడలను అమెరికా యుద్ధ నౌకలు ఆపి తనిఖీ చేస్తున్నాయి. సహకరించేందుకు నిరాకరిస్తే ప్రత్యేక సైనిక సిబ్బంది, సుశిక్షితులైన నౌకాదళ సిబ్బంది రంగంలోకి దిగుతారు. ఈ ఆపరేషన్స్‌కు యుద్ధ విమాన వాహక నౌకలో ఉన్న హెలికాప్టర్లు మద్దతు ఇస్తాయి. అమెరికా దళాలు తమ విస్తృత నిఘా వ్యవస్థల పైన, ఇతర సమాచారాల పైన కూడా ఆధారపడతాయి. చమురు నౌకల కదలికలను అవి ఎప్పటికప్పుడు పసిగడతాయి. అవసరమైతే సమీపంలోని గల్ఫ్ దేశాలలో ఉన్న బృందాలు కూడా రంగంలోకి దిగుతాయి.

**అంత తేలిక కాదు**

అమెరికా నౌకాదళం ఎంత శక్తివంతమైనదైనప్పటికీ ఈ తరహా అడ్డగింపు అంత తేలిక కాదని అధికారులు, మాజీ కమాండర్లు అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్‌కు విస్తృత వనరులు, జాగరూకతతో కూడిన సమన్వయం, నిరంతర నిఘా అవసరమని వారు తెలిపారు. ఒకవేళ నౌకలను స్వాధీనం చేసుకుంటే వాటి నిర్వహణకు సిబ్బంది అవసరమవుతారు. ఆ నౌకలను నిలిపి ఉంచడానికి స్థలం కూడా కావాల్సి ఉంటుంది. ఇప్పటికే క్లిష్టతరంగా ఉన్న ఆపరేషన్ మరింత సంక్లిష్టమవుతుంది. ఇరాన్‌తో సంబంధమున్న నౌకలౌముఖ్యంగా ఇరాన్ పతాకంతో ఉన్న నౌకలు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) మద్దతు తీసుకుంటాయి. హార్ముజ్ ప్రాంతంలో ఐఆర్‌జీసీని మంచి పట్టుంది. అదీకాక హార్ముజ్ జలసంధి ఇరుకుగా ఉండడంతో ఆపరేషన్ అంత సులభం కాదు. దాని సమీపంలోనే ఇరాన్ తీర ప్రాంతాలు ఉన్నాయి. వీటి నుంచి డ్రోన్లు, వేగవంతంగా దాడులు చేసే పడవలతో విరుచుకుపడే అవకాశం ఉంది. ఇక అడుగడుగునా అమర్చిన మందుపాతరలు సరేసరి.

**ఇరాన్ అమ్ములపొదిలో అపార ఆయుధ సంపత్తి**

యుద్ధంలో ఇరాన్ సైనిక శక్తి కొంత బలహీనపడినప్పటికీ దాని వద్ద ఇప్పటికీ అపార ఆయుధ సంపత్తి ఉంది. వేలాది బాలిస్టిక్ క్షిపణులు, వేగవంతంగా దాడి చేయగల పడవలు, అసమాన వ్యూహాలు దాని అమ్ములపొదిలో ఉన్నాయి. సమీపంలోని గల్ఫ్ దేశాలలో ఉన్న అమెరికా మౌలిక సదుపాయాల పైన, ఓడరేవుల పైన దాడులు చేయడం ద్వారా పోరును ఉధృతం చేసే సత్తా ఇరాన్‌కు ఉంది. తమ సైనిక బలగాలకు కొదవేమీ లేదని ఐఆర్‌జీసీ తేల్చి చెప్పింది. ఘర్షణలు కొనసాగితే మరిన్ని బలగాలు రంగంలోకి దిగుతాయని హెచ్చరించింది.

# సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి

- ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సహిస్తాం
- ప్రతి ఏడాది మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం
- సమగ్రశిక్ష ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ఎవరెస్ట్ పర్వతారోహణ చేయనున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల బృందం
- విద్యార్థుల నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ప్రారంభించిన మంత్రి లోకేష్
- దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక ప్రతిభావంతుల ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర
- విద్యార్థులను అభినందిస్తూ.. శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**అమరావతి-సూర్య వాస్తవం:** కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ఏపీ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశంలోనే మొదటిసారిగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర చేపట్టడం దేశంలో ఇదే తొలిసారి. 21 మంది విద్యార్థుల బృందం ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర చేయనుంది. 5,364 మీటర్ల ఎత్తులోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు అధిరోహించనున్నారు. వీరిలో 8 మంది బాలికలు ఉన్నారు. 15వ తేదీన మధ్యాహ్నం విద్యార్థుల బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకో నుంది. అక్కడి నుంచి ఈ ఎవరెస్ట్ పర్వతారోహణ సాహసయాత్ర ప్రారంభం కానుంది.

**కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి**

నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర చాలా ఆసక్తిగా అనిపిస్తోంది. మాలో ఉండని కృషి, పట్టుదల మీలో ఉంటాయి. మీ జీవితంలో ఇప్పటివరకు ఎన్నో మాటలు, అవమానాలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటిని అధిగమించి ఇక్కడి వరకు వచ్చారు. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి.

**సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి**


ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటాం. సపోర్ట్ చేస్తాం. మీలాంటి వారి ని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా మార్పు వస్తుం ది. దీనిని నేను వ్యక్తిగతంగా తీసుకుంటా. మా కుటుంబంలో కూడా ఒకరు సరిగా మాట్లాడటానికి తడబడేవారు. అనేక ఇబ్బందులు పడ్డారు. అతన్ని చాలామంది ఎగతాళి చేసేవారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఓ పరీక్ష పెడతాడు. ఆ పరీక్షను జయించే శక్తి కూడా ఇస్తాడు. మీ అందరికీ ఆ శక్తి ఉంది. ప్రభుత్వం కూడా మద్దతుగా ఉంటుంది. సవాళ్లను అధిగమనించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించాలి. సొంత పిల్లల్లా చూసుకోవాలి. వ్యక్తిగా నేను ఆశించేది సమాజంలో మీరు తీసుకురావాలి.

**ప్రతి ఏడాది మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం**

ప్రతి ఏడాది మిమ్మల్ని గుర్తించి ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం. నూతన ఆవిష్కరణలను సీఎం చంద్రబాబునాయుడు గారు కూడా ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు గారు ఒకమాట చెప్పారు. అమ్మకు చెప్పలేని పని చేయవద్దని సూచించారు. దీనిని అందరూ జీవితాంతం గుర్తుపెట్టుకోవాలి. జీవితంలో అనేక దశల్లో ఉపాధ్యాయుల దగ్గర నుంచి ఎంతో మంది సాయం అందిస్తారు. నా జీవితంలో కూడా పలువురు ఉపాధ్యాయులు, రాజిరెడ్డి గారిలాంటి ప్రొఫెసర్లు సాయం చేశారు. మనం కూడా సమాజానికి ఎంతోకొంత తిరిగి ఇవ్వాలి. మీ జీవితంలో కనీస 10 మందికి సాయపడాలి. అందరికీ ఆదర్శంగా ఉండాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడాలి. కసితో, పట్టుదలతో పనిచేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగులకు ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై దృష్టిపెట్టామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను విద్యార్థులు విజయవంతంగా పూర్తిచేయాలని కోరుకుంటూ, వారిని అభినందిస్తూ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరితో కలిసి గ్రూఫ్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఏఎస్ పీడీ కె.రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'నారీ శక్తి వందన్'కు మద్దతు పలుకుదాం

**● రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు సీఎం చంద్రబాబు నాయుడు లేఖ**



**అమరావతి- సూర్య వాస్తవం :** మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన్'కు పార్లమెంట్‌లో మద్దతుపై రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్ సభ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాశారు. 2029 ఎన్నికల నుంచే మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. జనసేన అధ్యక్షులు కె పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావుకు ముఖ్యమంత్రి లేఖలు రాశారు. మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టమని అన్నారు. చట్టసభల్లో మహిళలకు మూడో వంతు ప్రాతినిధ్యం కల్పించే చట్టాన్ని అమల్లోకి తెచ్చేందుకు మనస్ఫూర్తిగా మద్దతు పలకాలని కోరుతున్నాను. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలికే గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలి. ఈ చట్టం రాజకీయాలకు అతీతం.. ఇది దేశ గౌరవానికి సంబంధించిన విషయం. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమ ముద్ర వేయాలి. 'నారీ శక్తి వందన్ అధినియం' అమలుపరిచే విషయంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీగారిని, కేంద్ర ప్రభుత్వాన్ని సమిష్టిగా బలపరుద్దాం అని విజ్ఞప్తి చేస్తున్నానని తన లేఖలో సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రాజకీయ ప్రత్యర్థులు... వ్యాపారంలో మిత్రులు

**విశాఖపట్టణం, ఏప్రిల్14:**

ధికార టిడిపిలో మిలాఖత్ రాజకీయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీకి చెందిన మాజీ నాయకులతో చేతులు కలిపి పలు వ్యాపారాలు చేస్తున్నట్టు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్లాంటి రాజకీయాలను సహించేది లేదని కూడా ఆయన తేల్చి చెప్పారు. అంతేకాదు ప్రస్తుతం తెరమీదకు వచ్చిన అనేక అంశాలను ఆయన ప్రస్తావిస్తూ భవిష్యత్తులో ఇట్లాంటి రాజకీయాలు చేసే వారిని పక్కన పెడతానని కూడా హెచ్చరించారు. ఈ పరిణామం టిడిపిలో తీవ్ర చర్చనీయాంసంగా మారింది. అలాగని చంద్రబాబు చెప్తున్నట్టుగా ఇప్పటికి ఇప్పుడు వైసీపీ నాయకులను వదిలేసే పరిస్థితి కనిపించడం లేదు. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో వైసిపి మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మద్యం వ్యాపారం చేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి తెలియకుండా చక్రం తిప్పుతున్నారని వార్తలు వచ్చాయి. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రైస్ మిల్లింగ్ వ్యాపారంలో కూడా వైసీపీకి చెందిన మాజీ మంత్రులు నేతలతో నాయకులు మిలాఖత్ అయ్యారని ప్రభుత్వానికి సమాచారం చేరిందిఅలాగే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా వైసీపీ మాజీ మంత్రితో కలిసి కొందరు టిడిపి ఎమ్మెల్యేలు వ్యాపారం చేస్తున్నారని సమాచారం. ఇక ఉత్తరాంధ్రలోనూ ఇటువంటి రాజకీయాలకు కొదవ లేకుండా పోయింది. మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు చెబుతున్న దానికి భిన్నంగా కొందరు నాయకులు అడుగులు వేస్తున్నారు. అయితే ఇలాంటి సందర్భంలో వివాదాలు వచ్చినప్పుడు మాత్రమే నాయకుల పేర్లు బయటకు వస్తున్నాయి. మిగిలిన చోట్ల సర్దుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల విశాఖపట్నంలో ఓ కీలక కంపెనీకి భూములు సేకరించే అంశం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వైసిపి నేత సహాయం తీసుకుని రైతులను ఒప్పించిన వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే ఇది మంచి పరిణామం కాబట్టి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే తర్వాత కాలంలో ఏ మాజీ మంత్రితో చేతులు కలిపి భూములు ఇప్పించారో అదే మాజీ మంత్రితో కలిసి ఇసుక వ్యాపారంలో సదరు టిడిపి నాయకులు పనిచేస్తున్నారని తెలిసి పార్టీ అధిష్టానం విస్మయానికి గురైంది. దీంతో అటు ఎవరిని ఏమీ అనలేక ఇటు సమర్ధించుకోలేక క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులపై పార్టీ అంతర్మథనం చెందుతోంది. ఇది ఎన్నాళ్లు కొనసాగుతుందనేది చూడాలి.

# తమిళ ఎన్నికలకు ధురంధర్ లింక్

**చెన్నై, ఏప్రిల్ 14:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో మూడు రాష్ట్రాలు కేరళ, పాండిచ్చేరి, అస్సాం రాష్ట్రల ఎన్నికలు ముగిశాయి. తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాలు చాలా కీలకంగా మారాయి. బెంగాల్‌లో పాగా వేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇక తమిళనలదులో అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేస్తోంది. ఇక్కడ నామినేషన్లు పూర్తయ్యాక అన్ని పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి ద్రవిడ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహాలు రూపొందిస్తుంటే, హిందీ సినిమా 'దురంధర్' ద్రవిడవాద పార్టీను భయపెడుతోంది. దురంధర్ సినిమా అంటే పాకిస్తాన్ భయపడాలి. ఇందులో భారత దేశభక్తి, పాకిస్తాన్‌లో మన ఏజెంట్లు చేస్తున్న ఆపరేషన్లతో ఇప్పటికే పాకిస్తాన్ హడలెత్తిపోతోంది. సినిమాను నిషేధించింది. తమిళనాడులోని ద్రవిడవాద పార్టీలు సినిమా విడుదలను ఆపమని కోర్టుల్లో పిటిషన్లు వేశాయి. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా రిలీజ్ చేయవద్దని డిమాండ్ చేశాయి. ఎన్నికలయ్యే వరకు ఆపాలని వాదించాయి, ఎందుకంటే సినిమా బీజేపీకి అనుకూల ఓట్లు తెచ్చి, మిత్రపక్షాలకు లాభం చేస్తుందని భావిస్తున్నాయి. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోర్టు పిటిషనర్లు పార్టీ ప్రయోజనాలు ప్రభావితం చేసే సీన్లు న్యాయస్థానానికి చూపించలేకపోయాయి. సినిమాలో భారత గొప్పతనం, పాకిస్తాన్ రహస్య కార్యకలాపాలు మాత్రమే ఉన్నాయని, ఎన్నికలపై ప్రభావం లేదని కోర్టు తీర్పు ఇచ్చింది. సాక్ష్యాలు లేకుండా విడుదల ఆపడం అన్యాయమని న్యాయస్థానం పేర్కొంది. దేశభక్తి అంశాలు బీజేపీకి మాత్రమే లాభమని ద్రవిడ, విపక్ష పార్టీలు భావిస్తున్నాయి. దురంధర్ పాకిస్తాన్‌ను భయపెట్టాలని, తమిళనాడులో ద్రవిడ పార్టీలను కూడా భయపెట్టుతుందని వాదన. హిందీ సినిమా తమిళ ప్రేక్షకులను ప్రభావితం చేసి, ఓటింగ్ పద్ధతులను మార్చవచ్చని ఆందోళన. హిందీ అంటే తమకు నచ్చదని చెప్పే ద్రవిడ పార్టీలు హిందీ వర్షన్ కూడా విడుదల కావొద్దని భావించాయి. కోర్టు తీర్పు వ్యక్తి స్వేచ్ఛ, మీడియా హక్కులకు బలం. ద్రవిడ పార్టీలు ఈ వివాదాన్ని ప్రచారంలో ఉపయోగించుకుని, 'హిందీ ఆధిపత్యం' వాదన చేయవచ్చు. 'దురంధర్' విడుదలైతే, ఎన్నికల్లో బీజేపీ, మిత్రాలకు చిన్న ప్లస్, విపక్షాల వైఖరి కారణంగా సినిమా మొత్తం ఫలితాలపై ప్రభావితం చూపకపోవచ్చు.

## ప్లేట్ ఫిరాయించి... అలా దొరికిపోయాడు

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** అక్రమార్కులను.. దుర్మార్గులను.. మోసగాళ్లను ఇలా ఎంతోమందిని పోలీసులు జైలుకు పంపించి ఉంటారు. వారు చేసే అన్యాయాల మీద ఉక్కు పాదం మోపి ఉంటారు. కానీ ఈ తరహా మోసాన్ని ఎప్పుడూ చూసి ఉండరు. కనీసం సినిమాల్లో కూడా వాళ్లు చూసి ఉండరు. ఎందుకంటే మోసంలో ఇతడు పీహెచ్‌డీ కాదు, అంతకుమించి చేశాడు. తన నరనరంలో మోసాన్ని జీర్ణించుకున్నాడు. చివరికి పోలీసులను బురిడీ కొట్టించబోయి.. లాస్ట్ మినిట్ లో దొరికాడు.హైదరాబాద్ నగరంలో సాయంత్రం దాటితే చాలు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడతారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఖరీదైన ప్రాంతాలలో రాత్రిపూట విస్తృతంగా తనిఖీలు చేపడతారు.. తాగుబోతులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తారు. మరోసారి తాగితే జరిమానా విధిస్తారు. అంతటితోనే వాహనాలను సీజ్ చేసి.. కోర్టుకి ఈడుస్తారు. ఇది రొటీన్ ప్రక్రియ. డ్రంకెన్ డ్రైవ్ లో ఎంతటి తోపులైనా సరే దొరికి పోవాల్సిందే. ఎందుకంటే హైదరాబాద్ పోలీసులు వేసే స్కెచ్ చాలా ఉంటుంది మరి. కానీ ఇతడు ఏకంగా పోలీసులకే చుక్కలు చూపించాడు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఓ కారు అతివేగంగా వచ్చింది. దీంతో పోలీసులు ఆ వాహనాన్ని ఆపారు. దాని నడుపుతున్న వ్యక్తిని పరీక్షించారు. ఈలోగా పోలీసులు మరో వ్యక్తి వాహనాన్ని ఆపారు. అతడిని తనిఖీ చేస్తుండగా.. ఈ కారు నెంబర్ ప్లేట్ మారడాన్ని గమనించారు. ఒకసారిగా పోలీసులు ఆశ్చర్యపోయారు. ఇలా ఎలా జరుగుతుందంటూ తమలో తామే ప్రశ్నించుకున్నారు. చివరికి ఆ కారులో ఉన్న వ్యక్తిని కిందికి దింపి.. నెంబర్ ప్లేట్ మార్చే విధానాన్ని చూసి ఒకరకంగా షాక్ గురయ్యారు.అతడి మోసాన్ని గ్రహించిన పోలీసులు కిందికి దింపి.. అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనాన్ని సీజ్ చేశారు. అంతేకాదు అందులో ఉన్న టెక్నాలజీ.. పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంతవరకు తెలంగాణ పోలీస్ చరిత్రలోనే ఇటువంటి సంఘటన జరగలేదని తెలుస్తోంది. చలాన్ తప్పించుకునేందుకు.. డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిపోతే పోలీసులకు పట్టు పడకుండా ఉండడానికి అతడు ఈ మోసానికి తెరలేపినట్టు తెలుస్తోంది. నెంబర్ ప్లేట్ మార్చడానికి అతడు ప్రత్యేకంగా పరికరాలను సమకూర్చుకున్నాడు. దీనికోసం భారీగానే ఖర్చు పెట్టాడు. ఇంత ఖర్చు పెట్టే బదులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే బాగుంటుంది కదా అని నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు.

## కాశీ యాత్రలో గాయపడ్డ బి.యాలేరు గ్రామస్తులు

అనంతపురం: కాశీ యాత్రకు వెళ్లిన ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన పలువురు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించి.. వారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థలానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 48మంది గ్రామసులు బస్సులో కాశీయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా కాశీ గోపీగంజ్ టోల్‌గేట్ కి 59 కిలోమీటర్ల దూరంలో ఒక రోడ్డు ప్రక్కన వంట చేసుకునేందుకు బస్సును ఆపారు. రోడ్డుకు చాలా దూరంలో వంట చేసుకుంటుండగా.. ఒక టిప్పర్ వాహనం వేగంగా వచ్చి బస్సును ఢీకొంది. బస్సు సమీపంలో వంట చేస్తున్న వారిపై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని గోపీగంజ్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. అక్కడున్న యాత్రికులతో మాట్లాడి ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి ఈ ప్రమాద ఘటనను తీసుకెళ్లి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారిని స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కూడా వెంటనే స్పందించి తన మిత్రుడైన అక్కడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారని కేవలం 7 మందికి మాత్రమే గాయాలైనట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. వారిని స్వస్థలానికి తీసుకొచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్తులు కానీ వారి బంధువులు కానీ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కాశీ ప్రయాణానికి వెళ్లిన వారంతా సురక్షితంగా ఉన్నట్లు సునీత తెలిపారు.

## మృత్యువు అంచున ఉన్న వ్యక్తికి పునర్జన్మనిచ్చిన 'ఖాకీ' హీరోలు

**బాన్సువాడ, ఏప్రిల్ 13:** బాన్సువాడ పట్టణంలో సోమవారం నాడు ఒక ఉత్కంఠభరితమైన సంఘటన చోటుచేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్తాపం చెందిన గూడెం గల్లికి చెందిన రంగరి వెంకటి (55), ఆత్మహత్యే శరణ్యమని భావించి ఉరి వేసుకునే ముందు డయల్ 100కు సమాచారం అందించారు. క్షణాల్లో స్పందించిన పోలీసులు మృత్యువుతో పోరాడుతున్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు.?సమాచారం అందిన వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానికుల సహాయంతో ఖచ్చితమైన చిరునామాను సేకరించిన పోలీసులు, లోపల గడియ పెట్టుకున్న తలుపులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పగలగొట్టారు. అప్పటికే వెంకటి ఉరి వేసుకొని కొన ఊపిరితో వేలాడుతుండటం గమనించి, తక్షణమే అతడిని కిందికి దించి ప్రాథమిక చికిత్స అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్య సాయం అందడంతో బాధితుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.?విధి నిర్వహణలో అత్యంత సాహసాన్ని, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రాణాలను కాపాడిన పోలీసు కానిస్టేబుల్ డి. నవీన్ మరియు హోంగార్డ్ రాములులను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# బాబాసాహేబ్ ఐడియాలసీ నిరంతరం మనమధ్యే వుంటుంది

హైదరాబాద్: భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా లిబర్టీ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం అర్ధరాత్రి నివాళులర్పించారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని బాబాసాహెబ్ బర్త్ డే కేక్ కట్ చేసారు. కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిదంటే అది బాబాసాహెబ్ అంబేడ్కర్ బిక్షే. ఆర్టికల్ 3 అనే శక్తి ఇవ్వటం కారణంగే తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది. అంబేడ్కర్ అంటే సాధారణ వ్యక్తి కాదు. ఆయన ఒక ఐడియాలజీ. ఈ భూమి మీద ఎవరైనా యాంటీ అంబే?డ్కర్ ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగానైనా ఆయనకు బుద్ధి వచ్చి పేదలకు మంచి చేయాలి. ఇప్పటికీ కూడా ప్రతి చోట దళితులు, మహిళలపై ఆకృత్యాలు ఇంకా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కట్టినా సరే దళితులే భూములు కోల్పోతున్నారు. దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వాలు లాక్కుంటున్నాయి. ఈ పరిస్థితిని సవరించుకుంటూ పేదల భూములను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాల్సిన సందర్భం ఇది. మనం వెలుగుమట్లలో చూశాం. పరిగిలో కూడా అసైన్డ్ భూములనే పెద్ద ఎత్తున తీసుకుంటున్నారు. అక్కడ 12 వందల ఎకరాలు సేకరిస్తే అందులో వెయ్యి ఎకరాలు అసైన్డ్ భూములే. బాబా సాహెబ్ అంటేనే ధైర్యం. ఆయనిచ్చిన ధైర్యంతో పేదవాళ్లకు న్యాయం చేసేలా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ భూమి మీద ఎవరైనా యాంటీ అంబేడ్కర్ ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగానైనా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలి. వాళ్లు పేదల పక్షాన నిలబడాలి. అంబేడ్కర్ గారంటే ఒక సాధారణ మనిషి కాదు. ఆయన ఒక ఐడియాలజీ, ఒక థాట్. ఆయన ఐడియాలజీ నిరంతరం మన మధ్యనే ఉంటుందని అన్నారు.

## నెక్లెస్ రోడ్లో గ్రూప్-1 ఆఫీసర్స్ సెక్లాథాన్ కార్యక్రమం

**హైదరాబాద్:** గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో సెక్లాథాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శాంతికుమారి, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, కోర్సు డైరెక్టర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి గ్రూప్ ఆఫీసర్స్ సెక్లాథాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైజింగ్ తెలంగాణ నినాదం వ్యాప్తి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఆలోచనతో గ్రూప్-1 ఆఫీసర్స్ సైక్లాథాన్ నిర్వహించారు. ఈ సైక్లాథాన్ లో 200 మంది గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## కాలువలోకి దూసుకుపోయిన కారు.. ప్రయాణికులు సురక్షితం

**తిరుపతి:** ఆగి ఉన్న ఆటోను ఢీకొనికారు మురికి కాలువలోకి చొచ్చుకెళ్ళింది. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నై హాస్పిటల్ ఎదురుగా ఘటన జరిగింది. ఒక ఓ హిజ్రా ను పెళ్లి చేసుకొని జీవిస్తున్న భార్యాభర్తలు మద్యం మత్తులో డ్రైవ్ చేయడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదం నుండి బయటపడ్డ ఇరువురు సురక్షితంగా వున్నారు.

# రోజా సెకండ్ ఇన్నింగ్స్..

**చెన్నై, ఏప్రిల్ 14:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి రోజా వేరే ఆలోచనతో ఉన్నట్టు కనిపిస్తున్నారు. ముఖ్యంగా తమిళ రాజకీయాలను ఒక ఆప్షన్ గా పెట్టుకున్నారు. ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనను విస్మరిస్తే వెంటనే తమిళ రాజకీయాల్లోకి వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్టు ఉన్నారు. ఎందుకంటే రోజాకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వచ్చే ఎన్నికల్లో సీటు దక్కుతుందా లేదా అనే అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న నగిరిలో టిడిపి పట్టు బిగిస్తోంది. మరోవైపు రోజా నాయకత్వాన్ని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకిస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. అందుకే టిక్కెట్ల విషయంలో ఎటువంటి మొహమాటాలకు పోదలుచుకోలేదు జగన్మోహన్ రెడ్డి.మొన్నటి ఎన్నికల్లోనే రోజాకు నగిరి టికెట్ వస్తుందా లేదా అన్న అనుమానాలు వెంటాడాయి. అయితే ఈసారి తప్పకుండా రోజాను తప్పించాల్సిందేనని ఆ జిల్లాకు చెందిన సీనియర్ మాజీమంత్రి ఒకరు గట్టిగానే జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లోనే రోజాకు టికెట్ వద్దని వారించారట. కానీ ఆమెకు టికెట్ ఇవ్వకపోతే నెగిటివ్ ఫీడ్బ్యాక్ వెళుతుందని భావించి జగన్మోహన్ రెడ్డి ఆమెకు టికెట్ ఇచ్చారు. అయితే ఈసారి మాత్రం ఆమెకు టికెట్ లేదని స్పష్టంగా తెలుస్తోంది. అందుకే సెకండ్ ఆప్షన్ గా రోజా తమిళ రాజకీయాలను ఎంపిక చేసుకున్నారు. తాజాగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డిఎంకె తరఫున ప్రచారం చేస్తున్నారు రోజా. ఇదంతా ముందు చూపులో భాగమేనని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.రోజా భర్త సెల్వమణి తమిళ దర్శకుడు. అక్కడ సినిమా రంగంతో పాటు రాజకీయ రంగాల్లో ఆయనకు పరిచయాలు ఎక్కువ. రోజా సైతం తమిళనాడులో నటిగా గుర్తింపు పొందారు. ఆమె ఆది నుంచి సీఎం స్టాలిన్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారు. ఆమెను స్టాలిన్ సోదరిగా చూస్తారు. ఒకవేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏపీలో మొండి చేయి చూపితే.. వెంటనే తమిళ రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాలని రోజా భావిస్తున్నారట. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం భిన్నంగా ఆలోచిస్తోంది ఆమె విషయంలో. ఒకవేళ పార్టీలో కొనసాగితే కొనసాగని.. లేకుంటే వెళ్లిపోని అని సింపుల్ గా తీసుకుంటుందట. పైగా ఏపీ రాజకీయాలతో విసిగిపోయిన రోజా.. సెకండ్ ఇన్నింగ్స్ తమిళ రాజకీయాలు అని పొలిటికల్,సినీ వర్గాల్లో ఒక చర్చ నడుస్తోంది. చూడాలి ఆమె ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో..

# ఒంగోలులో దారుణం!

– తల్లినే నిప్పంటించిన కన్నకొడుకు

**ప్రకాశం:** జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఒంగోలులోని గద్దలగుంట రామాలయం ఎదురుగా ఉన్న ఇంట్లో ఓ మహిళను ఆమె కన్నకొడుకే నిప్పంటించినట్టు సమాచారం. ఈ ఘటనలో మంటల్లో తీవ్రంగా కాలిపోయిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలిసిన ఒంగోలు ఒకటో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బీహార్ కొత్త సీఎంగా సమ్రాట్?

పాట్నా, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్)

రాజ్యసభ ఎంపీగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తదుపరి ముఖ్యమంత్రి, మంత్రులు ఎవరన్న దానిపై ఉత్కంఠత నెలకొంది. అలాగే నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఏ తేదీన అన్న దానిపై కూడా ఉత్కంఠత కొనసాగుతోంది. అయితే.. ఈ నెల 14 న ముఖ్యమంత్రి పదవికి నితీశ్ రాజకీనామా చేయనున్నట్లు తాజా సమాచారం. అదే రోజు కొత్త ముఖ్యమంత్రి, మంత్రివర్గం కూడా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది.అంతేకాకుండా కొత్త మంత్రివర్గంలో ఎవరెవరు మంత్రులుగా ప్రమాణం చేస్తారు? అన్న దానిపై కూడా మబ్బులు వీడిపోతున్నాయి. జేడీయూ, బీజేపీ మధ్య ఇప్పటికే ఫైనల్ లిస్ట్ తయారైందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌదరి అయ్యే అవకాశాలున్నాయి. అదే విధంగా జేడీయూ కోటాలో డిప్యూటీ సీఎంగా నిశాంత్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

నిశాంత్ కుమార్ ? డిప్యూటీ సీఎం, విజయేంద్ర యాదవ్, విజయ్ కుమార్ చౌదరి, శ్రవణ్ కుమార్, అశోక్ చౌదరి, లేసీ సింగ్, మదన్ సహానీ,

జమా ఖాం, సునీల్వీరందరి అనుభవం, రాజకీయంపై వున్న పట్లును పూర్తిగా పరిశీలించిన తర్వాతే వీరికి మంత్రి పదవులు కట్టబెట్టాలన్న కసరత్తు నడిచింది.

15 న కొత్త కేబినెట్ ప్రమాణ స్వీకారం?

15 న కొత్త కేబినెట్ ప్రమాణ స్వీకారం వుంటుంది. చివరి కేబినెట్ భేటీ నితీశ్ అధ్యక్షతన జరగనుంది. ఆ తర్వాత జేడీయూ శాసనసభా పక్షం సమావేశం జరగనుంది. ఇందులో రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం చర్చిస్తారు. మరీ ముఖ్యంగా నితీశ్ కుమార్ పాత్రపై కూడా చర్చ జరగనుంది.

# మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం

**కేబినెట్ మార్పు చేర్పుల సమీకరణాలు**

**విజయవాడ, ఏప్రిల్ 14:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులపై ప్రదర్శిస్తున్న అసహనం కేవలం పరిపాలనాపరమైన కోపమే కాకుండా, రాబోయే భారీ రాజకీయ మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఇటీవలి కేబినెట్ సమావేశంలో కేబినెట్ అజెండా మీడియాకు లీక్ అవ్వడంపై ఆయన స్పందించిన తీరు, మంత్రుల పనితీరుపై ఆయన ఇస్తున్న రేటింగ్స్.. త్వరలోనే ఏపీ మంత్రివర్గంలో మార్పుచేర్పులు ఉండబోతున్నాయనే అంచనాలను బలపరుస్తున్నాయి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో, అజెండాలోని కీలక అంశాలు అధికారికంగా వెల్లడించక ముందే మీడియాలో రావడంపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన దివంగత ఎన్టీఆర్ హయాంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేశారు. బడ్జెట్ వివరాలు లీక్ అయినందుకు ఎన్టీఆర్ మొత్తం మంత్రివర్గాన్నే రద్దు చేసిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. గోప్యత పాటించలేని మంత్రులు ఉంటే ఎంత, లేకపోతే ఎంత అని నిలదీశారు. ఇది మంత్రులకు ఇచ్చిన ఆఖరి హెచ్చరికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తోంది . సాధారణంగా చంద్రబాబు తన గత అనుభవాల దృష్ట్యా, ప్రభుత్వం సగం కాలం పూర్తి చేసుకునే సమయానికి మంత్రుల పనితీరుపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేస్తారు. ప్రస్తుతం మంత్రుల గ్రాఫ్, ప్రజల్లో వారి ఇమేజ్, శాఖలపై పట్టు వంటి అంశాలను ఆయన నిశితంగా గమనిస్తున్నారు. ఎవరైతే ఆశించిన స్థాయిలో పని చేయడం లేదో, వారిని తప్పించి కొత్త రక్తానికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే మూడు నాలుగు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను సెమీఫైనల్స్‌గా భావిస్తున్న బాబు, పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు సమర్థులైన నేతలకు మంత్రి పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. కేబినెట్ అజెండాను కూడా ముందస్తుగా చదువుకోకుండా వస్తున్న మంత్రులపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల సమయానికి ప్రజల్లో మంచి మైలేజ్ ఉన్న నేతలతో కూడిన కొత్త టీమ్ ను రంగంలోకి దించే అవకాశం ఉంది. అజెండా కాపీలు ఎవరు లీక్ చేస్తున్నారో, ఏ మంత్రులు మీడియా ప్రతినిధులతో అతిగా సాన్నిహిత్యం నెరుపుతున్నారో తనకు తెలుసని చంద్రబాబు సంకేతాలిచ్చారు. ఇది మంత్రులలో ఒక రకమైన భయాన్ని కల్పించింది. కేవలం లీకులే కాకుండా, శాఖా పరమైన నిర్ణయాల్లో జాప్యం, కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వంటివి కూడా బాబు అసహనానికి కారణమయ్యాయి. ఈసారి మంత్రివర్గ మార్పుల్లో నారా లోకేష్ మార్క్, అలాగే కూటమి ధర్మం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు కూడా కీలకం కానున్నాయి. యువ నేతలకు ప్రాధాన్యత పెంచడం, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడం ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వంటి అంశాల ఆధారంగా కొత్త మంత్రుల ఎంపిక ఉండవచ్చు. పనితీరు బాలేని సీనియర్లను పార్టీ బాధ్యతలకు పరిమితం చేసి, చురుకైన వారిని కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం మెండుగా ఉంది. చంద్రబాబు సీరియస్ లుక్ వెనుక ఒక పెద్ద క్లీనింగ్ ప్రాసెస్ దాగి ఉందని అర్థమవుతోంది. పరిపాలనలో క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా తప్పిస్తాననే సందేశాన్ని ఆయన బలంగా పంపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే లేదా రెండేళ్ల పాలన ముగిసిన వెంటనే ఏపీ కేబినెట్‌లో భారీ మార్పులు జరగడం దాదాపు ఖాయమని చెప్పవచ్చు.

# ఏపీలో కొత్తగా మరో 30ఇండస్ట్రియల్ క్లస్టర్లు

**కడప, ఏప్రిల్14:** ఏపీ ప్రభుత్వం మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. గతంలో 20 కస్టర్లు ఏర్పాటు చేయగా.. వాటికి తోడు మరో 30 కలిపి మొత్తం 50 రానున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల్ని కేంద్రానికి కూడా పంపింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో భూముల్ని కూడా గుర్తించారు అధికారులు. ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్లలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది.రాష్ట్రంలో ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

# సింగపూర్ ట్రైనింగ్ మంత్రులు

**విజయవాడ, ఏప్రిల్14:** ఈ నెల 21 నుంచి 27 వరకు తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో పర్యటిస్తారు. తొమ్మిదిమంది మంత్రుల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, వ్యవయసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ తొమ్మిది మంత్రులతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి సీనియర్ అధికారులు కూడా సింగపూర్ వెళ్లబోతున్నారు.రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సుపరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలతో పాటుగా ఇతర అంశాలపై నైపుణ్యాలు పెంచుకునేందుకు శిక్షణ కోసం మంత్రులు సింగపూర్ వెళ్లబోతున్నారు. ఈ పర్యటనలో మంత్రులకు ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై శిక్షణ ఉంటుంది. ఈ తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇచ్చే లీడ్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047 విజన్ అమలులో భాగంగా ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. మొదటిరోజు మంత్రులకు నేషనల్ ఫస్ట్ అంశంపై శిక్షణ ఉంటుంది.. రెండో రోజు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యే అంశంపై ట్రైనింగ్ ఉంటుంది. మూడో రోజు అత్యవసర పరిస్థితులు ఎదురైతే.. ఆ సంక్షోభాలను ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఉంటుంది. నాలుగో రోజు డిజిటల్ గవర్నమెంట్, సాంకేతిక పరిజ్ఞానం అమలుపై ట్రైనింగ్ ఇస్తారు. ఐదో రోజు ఆర్థిక వృద్ధిపై శిక్షణ ఉంటుంది.. ఆరో రోజు పొలిటికల్ రెస్పాన్సిబులిటీ, ప్రజల్లో నమ్మకం కలిగించే అంశంపై ట్రైనింగ్ ఇస్తారు. ఏడో రోజు యాక్షన్ ప్లాన్‌పై చర్చిస్తారు.. ఆ రోజుతో సింగపూర్‌లో ఏపీ మంత్రుల శిక్షణ ముగుస్తుంది.

# వైసీపీ సెంటిమెంట్ వర్కౌటవుతుందా

**నెల్లూరు, ఏప్రిల్ 14:** సీపీ సెంటిమెంట్ తో జనం ముందుకు వెళుతుంది. అది ఎంత వరకూ సక్సెస్ అవుతుందో తెలియదు కానీ... ప్రాంతాల వారీగా వైసీపీ ఆ ప్రాంత ప్రధాన సమస్యలపై ఉద్యమం చేస్తూ తిరిగి పుంజుకోవాలని చూస్తుంది. చూసేందుకు ఇది మంచి స్ట్రాటజీలాగే కనిపిస్తుంది. దీంతో ఆ ప్రాంత నేతలు బయటకు వస్తున్నారు. అలాగే ప్రజల్లోకి కూడా పార్టీ బలంగా వెళ్లగలుగుతుంది. అంటే రెండు రకాలుగా పార్టీకి ప్రయోజనమేనని అంటున్నారు. జగన్ నిర్దేశించిన మేరకు ఇటు రాయలసీమలోనూ, అటు ఉత్తరాంధ్రలోనూ వేర్వేరు సమస్యలపై వైసీపీ పోరాటం చేయడం రానున్న ఎన్నికల్లో తమకు కలసి వస్తుందని వైసీపీ గట్టిగా భావిస్తుంది. ఉత్తరాంధ్రలో ఇటీవల మూలాపేట పోర్టు నిర్మాణాన్ని నిలిపివేయడంపై వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. తాము అధికారంలో ఉండగా 70 శాత పనులు పూర్తి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూలాపేట పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిధులన్నీ అమరావతి నిర్మాణానికే ఖర్చు పెడుతుందని సెంటిమెంట్ ను ఆ ప్రాంత ప్రజల్లో కలిగించేలా నేతలు మాట్లాడారు. నిధులన్నీ ఒక్క ప్రాంతానికే ఖర్చు చేస్తే మిగిలిన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని వారు ప్రశ్నిస్తూ గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో కోల్పోయిన పట్టును తిరిగి సంపాదించే పనిలో వైసీపీ పడిందని భావించాలి. మరొకవైపు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ ఇటీవల ఆందోళనకు దిగింది. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడికి సీమ ప్రాంత ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ సీమలోని అన్ని జిల్లాల్లో సభలను, సమావేశాలను, ఆందోళనలను నిర్వహిస్తున్నారు. అన్నీ ఒకే చోట కేంద్రీకరిస్తూ, చివరకు రైతుల ప్రయోజనాలను కూడా పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు జనంలోకి వెళుతున్నారు. ఇలా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వేర్వేరు సమస్యలపై ప్రజల్లోకి వెళుతూ ఆందోళనలు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో చూడాలి.

సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


గ్రామపంచాయతీ కార్యాలయంలో

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**వేముల సూర్య వాస్తవం:** భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేముల మండలం గొందిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో, గ్రామస్తులు మరియు పంచాయతీ స్పెషలాఫీసర్ కృష్ణయ్య మరియు పంచాయతీ సెక్రెటరీ అనిల్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం గ్రామ సమస్యలపై గ్రామస్తులతో కలిసి గ్రామసభ కార్యక్రమంలో తెలుగు యువత మండల కార్యదర్శి లోకేపల్లి మల్లికార్జురెడ్డి, నాగభూషణ్ రెడ్డి, దయ్యం రామ సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి, వసదేవ రెడ్డి, గడ్డం తిరుపలు, ప్రసాద్, సోమేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగినది.

## ప్రజా సమస్యల పరిష్కారమే మన కూటమి కర్తవ్యం





ప్రజా దర్బార్లో టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

**పులివెందుల సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కారమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడమే ప్రధాన బాధ్యత అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ప్రజాదర్బార్" నిర్వహించారు. వాటిలో భాగంగా ముందుగా కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని బిటెక్ రవి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజల వినతులు, అభ్యర్థనలు స్వయంగా విని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను బిటెక్ రవి ఆదేశించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడం తన ప్రధాన బాధ్యత అని , అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలని, పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఏ సమస్య తలెత్తిన అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బిటెక్ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గుత్తి పెన్షనర్స్ భవనంలో డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి సంబరాలు



**గుత్తి సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ స్వ ర్ణాంబ,కోశాధికారి జెన్నే కుల్లాయిబా బు డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో వక్త లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆశా జ్యోతి అంబే ద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత ప్ర ముఖ సంఘ సంస్కర్త,ఆర్థిక వేత్త దళితులు.మహిళల,కార్మికుల హ క్కుల కోసం పోరాడిన ధీరుడు.భా రత దేశం మొట్ట మొదట న్యాయ శాఖ మంత్రి వర్యులు.చదువు చె ప్పింది బ్రాహ్మణ,విదేశీ చదువు లకు సహాయం చేసింది క్ష త్రియ,పెళ్ళి చే సుకుంది బ్రాహ్మీన్,మతంలోకి మా రింది క్షత్రియ సిద్ధార్థుడు స్థాపించిన బౌద్ధం అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబుతెలిపారు.ఈకార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాం బ,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్,షైక్షా వలి, నారాయణరెడ్డి,విజయ భాస్కర్ రె డ్డి,వెంకట సుబ్బమ్మ,ఈశ్వరమ్మ,దు ర్గమ్మ, సరోజ,శకుంతల మ్మ,లక్ష్మి నా రాయణ రెడ్డి,స్వామి దాస్,గోవింద ప్ప,హస్సన్ అహమ్మద్ మొదలగు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపల్ పోరులో కూటమి విజయమే లక్ష్యం:

### ప్రతి వార్డులోనూ కూటమి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలి

క్యాడర్ సమావేశంలో లోపులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీలోని టీడీపీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి క్యాడర్ మిటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పులివెందుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ప్రతి వార్డులోనూ కూటమి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కార్యకర్తలు సైనికుల్లా కదలాలనిపిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించి, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, కూటమి నాయకులు, అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు,ఎపి ఎడ్యుకేషన్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, వైవి మల్లికార్జున రెడ్డి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష,నల్లాగారి భాస్కర్ రెడ్డి,గంగాధర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి(వెంకీ) రహంతుళ్ళ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమానికి ప్రేరణ

# డా. బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్

డా. ముచ్చుకోట సురేష్ బాబు



**బి.ఆర్.**అంబేద్కర్ చిరస్థాయి ప్రభావం ఆంధ్రప్రదేశ్ లో దళిత ఉద్యమ దిశను ఇంకా ప్రభావితం చేస్తూనే ఉంది. గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగిన దీర్ఘకాల పోరాట చరిత్రను ఇది ప్రతిబింబిస్తుంది.ఈ ఉద్యమాన్ని చారిత్రాత్మకంగా పరిశీలిస్తే, దళితుల ఆత్మగౌరవ భావం ఒక్కసారిగా ఏర్పడినది కాదని, దశాబ్దాల పాటు సాగిన సామాజిక సంస్కరణలు, రాజకీయ చైతన్యం, సిద్ధాంత పరమైన మార్పుల ఫలితంగా అది అభివృద్ధి చెందిందని స్పష్టమవుతుంది. పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో ప్రారంభమైన ఈ చైతన్యానికి భాగ్యరెడ్డి వర్మ అరిగే రామస్వామి వంటి సంస్కర్తలు నేతృత్వం వహించారు. వారు పీడిత వర్గాలలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేశారు.ఈ నాయకులు ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్, సునీతి బాల సమాజం వంటి సంస్థలను స్థాపించి విద్య, మద్యనిషేధం, ఆత్మగౌరవం వంటి అంశాలపై దృష్టి సారించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా విస్తృత ఉద్యమానికి వారు పునాది వేశారు. అయితే, దళిత ఉపవర్గాల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు ఐక్యతకు సవాలుగా నిలిచాయి.ఈ ఉద్యమానికి కీలక మలుపు బి. ఆర్. అంబేద్కర్ ప్రభావంతో వచ్చింది. విద్య, సంఘటితం కావడం, రాజకీయ సాధికారతపై ఆయన ఇచ్చిన పిలుపు దళిత ఉద్యమాన్ని కొత్త దిశలో నడిపింది. కులవ్యవస్థపై ఆయన చేసిన విమర్శలు, రాజ్యాంగ హక్కులపై ఆయన ఇచ్చిన ప్రాధాన్యం కొత్త తరానికి చెందిన నాయకులను నిర్మాణాత్మక మార్పుల కోసం పోరాడేలా ప్రేరేపించాయి.స్వాతంత్ర్యం అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమం క్రమంగా రాజకీయ దిశగా మలుపు తిరిగి, ప్రతినిధిత్వం, విద్యలో అవకాశాలు, ఆర్థిక హక్కులు వంటి అంశాలను ముందుకు తెచ్చింది. అయితే, కారంచేడు చుండూరు నరమేధం వంటి ఘోర సంఘటనలు ఈ ఉద్యమానికి నిర్ణాయక మలుపుగా నిలిచాయి."ఈ సంఘటనలు కుల ఆధారిత అణచివేత ఎంత లోతుగా వేరూరిందో బయటపెట్టి, రాష్ట్రవ్యాప్తంగా దళిత సమాజాన్ని ఒక్కటిగా కదిలించాయి" అని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. బొజ్జా తారకం కత్తి పద్మారావు వంటి నాయకులు నిరసనలను సమీకరించడంలో, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వంటి వేదికలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు.ఈ దశలో దళిత ఉద్యమం సిద్ధాంతపరంగా కూడా మార్పును అనుభవించింది. అంబేద్కర్ ఆలోచనలను మార్క్సిస్టు విశ్లేషణతో మేళవించేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. కులం మరియు వర్గం మధ్య సంబంధాన్ని అర్థం చేసుకునే దిశగా ఈ ప్రయత్నాలు దళిత మేధో సంప్రదాయాన్ని బలోపేతం చేశాయి.కారంచేడు సంఘటన నేపథ్యంలో దళిత, రాడికల్ మరియు ప్రోగ్రెసివ్ సంస్థల సమిష్టి కృషితో ఆల్ ఇండియా దళిత్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ వైపు భారీ "చలో అసెంబ్లీ" ర్యాలీ నిర్వహించబడింది. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు ఐదు లక్షల మంది పాల్గొన్న ఈ ర్యాలీకి ప్రముఖ దళిత నాయకులు, మానవ హక్కుల కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సంఘటనపై ఉన్న తీవ్ర ఆగ్రహాన్ని ఇది ప్రతిబింబించింది.ఈ విస్తృత నిరసనల ప్రభావంతో, ఎన్ టి రామారావు నేతృత్వంలోని ప్రభుత్వం స్పందించాల్సి వచ్చింది. ఈ అంశంపై శాసనసభలో విస్తృత చర్చ జరిగింది. దళితులపై జరిగిన దాడులను ప్రభుత్వం అంగీకరించి, విచారణ కోసం న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.ఈ నిరసన తరంగం 1985 సెప్టెంబర్ 1న జరిగిన చారిత్రాత్మక "చలో చిరాల" సభతో కొనసాగింది. ఈ సభలో మూడు లక్షలకు పైగా దళితులు పాల్గొని, ఆవేదనతో కూడిన నినాదాలతో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వేదికను పూర్తిగా దళితులకు కేటాయించడం ఒక ముఖ్య విశేషం. ఇకపై తమ తరపున ఇతరులు మాట్లాడాల్సిన అవసరం లేదని, తమ స్వరాన్ని తామే వినిపిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ సభను ప్రజాయుద్ధ నౌక గద్దర్ ప్రారంభించడం ఉద్యమానికి సాంస్కృతిక శక్తిని జోడించింది. ఆయన రచించి పాడిన "దళిత పులలమ్మ..." పాట దళితుల ధైర్యాన్ని, భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని ప్రతిబింబించింది. తన గీతాల ద్వారా గద్దర్ అణగారిన వర్గాల స్వరంగా నిలిచి, ఉద్యమానికి ప్రేరణనిచ్చారు. 1990 దశకంలో దళిత సమాజంలో అంతర్గత అసమానతలు స్పష్టమయ్యాయి. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎంఆర్పీఎస్ ఉద్యమం వెలుగులోకి వచ్చి, రిజర్వేషన్లలో ఉపవిభజన కోరింది. ఇది వేర్వేరు షెడ్యూల్డ్ కులాల మధ్య సమాన అవకాశాల అవసరాన్ని ముందుకు తెచ్చింది.దళిత మహిళలు కూడా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ భూహక్కులు, సామాజిక న్యాయం, లింగ వివక్ష వంటి అంశాలను ముందుకు తెచ్చారు. వారి భాగస్వామ్యం ఉద్యమాన్ని మరింత సమగ్రంగా మార్చింది.ఇటీవలి దశాబ్దాల్లో ఈ ఉద్యమం అంతర్జాతీయ స్థాయికి విస్తరించి, కుల వివక్షను గ్లోబల్ మానవ హక్కుల సమస్యగా ప్రస్తావించింది. సమానత్వం, న్యాయం వంటి అంశాలపై ప్రపంచవ్యాప్త చర్చలతో దళిత పోరాటాన్ని అనుసంధానించింది.గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ, కుల హింస, ఆర్థిక అసమానతలు, అంతర్గత విభేదాలు వంటి సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమం ప్రజాస్వామ్య విలువలను బలపరుస్తున్న శక్తిగా నిలుస్తోంది.బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆధారంగా చేసుకుని, సమానత్వం, గౌరవం, న్యాయం కలిగిన సమాజం కోసం ఈ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

**కుల వివక్షకు వ్యతిరేకంగా విస్తృత ఉద్యమానికి వారు పునాది వేశారు. అయితే, దళిత ఉపవర్గాల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు ఐక్యతకు సవాలుగా నిలిచాయి.ఈ ఉద్యమానికి కీలక మలుపు బి. ఆర్. అంబేద్కర్ ప్రభావంతో వచ్చింది.**

న్యాయవాదుల ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## బడుగు, బలహీనవర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్

## న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తులసీరామ్



**పులివెందుల సూర్య వాస్తవం:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందు గల కోర్టు ఆవరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తులసి రామ్, తోటి న్యాయవాదులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది తులసి రామ్, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలను స్థాపించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. అంబేద్కర్ విద్యనే శక్తిగా భావించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం పోరాడారని వివరించారు. ఆయన చూపిన మార్గం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతోనే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామ్మోహన్, నరసింహారెడ్డి, లక్ష్మీ నరసింహులు, ప్రతాప్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి, సతీష్, మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అనంతలో భార్యపై చాకుతో దాడి చేసిన భర్త అరెస్ట్

## గాయపడిన భార్యకు ఆసుపత్రిలో చికిత్స



### ప్రాణాపాయం లేదని ధ్రువీకరించిన డాక్టర్లు

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** భార్యపై చాకుతో దాడి చేసి గాయపరిచిన భర్తను మూడవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే....అనంతపురం పట్టణంలోని స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన రాజేష్ , తేజస్వినిలు 14 సంవత్సరాల కిందట ప్రేమించి కులాంతరం వివాహం చేసుకున్నారు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజేష్ లారీ డ్రైవర్ ... తేజస్విని స్థానికంగా ఉన్న ఓ బిర్యాణీ సెంటర్ లో సర్వర్ గా పని చేస్తోంది.వీరిద్దరి మధ్య ఇటీవలే మనస్పర్థలు నెలకొన్నాయి. దీంతోనే రాజేష్ మంగళవారం నాడు సదరు బిర్యాణీ సెంటర్ వద్దకు వెళ్లి గొడవపడ్డాడు.అనంతరం స్టిక్కర్స్ కట్ చేసే చాకుతో దాడి చేసి గాయపరిచాడు. విడిపించేందుకు వెళ్లిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి చిన్నపాటి గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో బ్లూకోల్ట్స్ పోలీసులు గాయపడిన ఇద్దరినీ జిల్లా సర్వజన ఆసుపత్రికి తీసికెళ్లి చికిత్స చేయించారు. ప్రమాదమేమీ లేదని డాక్టర్లు ధ్రువీకరించారు.కేసు నమోదు చేసి రాజేష్ ను అరెస్టు చేశామని అనంతపురం త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు.

# నవభారత నిర్మాతకు జోహార్లు



**అనంతపురం - సూర్య వాస్తవం :** నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని బీ.ఎస్. ఎన్.ఎల్. జనరల్ మేనేజర్ షేక్ ముజీబ్ పాషా అన్నారు. అనంతపురంలోని బీ.ఎస్. ఎన్.ఎల్ వేమన భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి. నివాళులర్పించారు. జాతికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన అపర మేధావి అని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెడ్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనమన్నారు. డీజీఎం బాలగంగాధర్ రెడ్డి, కడప డీజీఎం బాలాజీ, బీఎస్.ఎన్.ఎల్ డీఈ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## డి.ఎస్.పి, సీఐ ని కలిసిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడుడాక్టర్ కోలా ప్రసాద్



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి మురళి నాయక్, అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ ను మంగళవారం దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ మర్యాదపూర్వకంగా వారిని కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం వారికి చిత్రపటాలను అందించడం జరిగిందన్నారు. భారతదేశ పరిస్థితుల అనుగుణంగా దేశంలో ఉండాల్సిన చట్టాలను బిఆర్ అంబేద్కర్ రచించడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలన్నారు. దళితులపై జరిగే దాడులను ఎప్పటికప్పుడు ఖండించడం జరుగుతుందన్నారు. దళితులపై దాడులు జరిగితే పోలీసులు విచారణ జరిపి దళితులకు న్యాయం చేయాలని వారిని కోరారు. అంతకుముందుగా పట్టణంలోని ఆయన కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన 135వ జయంతి కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ కు హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి -సూర్య వాస్తవం :** పామిడి పట్టణం 20వ వార్డు ఇన్చార్జ్ రాజు ప్రత్యేక ఆహ్వానం మేరకు పామిడి పట్టణం రాజు స్వగృహం నందు రాజు తమ్ముడు కూతురు వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పామిడి మండలాల టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ కార్యక్రమంలో.. కత్రిమల ప్రభాకర్ చౌదరి,బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ,గౌస్ పీరా,సురేష్ రెడ్డి, బొమ్మ మోహన్ కృష్ణ, రామాంజినేయులు నాయక్, ఓబుళపురం వెంకటేష్, చీమల రాము,మహమ్మద్ రఫీ,సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు,బేల్దారి రాజన్న,రమణ, వడ్డే సుదర్శన్, బోయ శేఖర్, పల్లె శ్రీనివాసులు, దేవదాసు,పఠాన్ ఖలందర్,శివ అభిరామ్, పురుషోత్తం, జగన్ గౌడ్, రమేష్ గౌడ్, కొండాపురం రాజు, మరియు పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం లో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన సిద్ధాంతాలను. ఆయన ఆలోచన విధానాన్ని. భారతదేశంలో అమలు చేయాలని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల. కోసం ఎన్నో రాజ్యాంగంలో అమలుపరిచి. బడుగు బలహీన వర్గాలకి. రాజ్యాంగం. కుల మతాలు భేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని ఆయన సిద్ధాంతాలను అమలు చేయాలని ఏపీ ఎంఆర్పిఎస్ ప్రత్యేకంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో రాసినవన్నీ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రత్యేక విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమం నిర్వాహకులు. యు రమణ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు.. ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ. ఓబులేష్. శంకర్. రామకృష్ణ ఆలమూరు. సంజీవులు. ఓబులేష్. కుంటెన్న రాజేంద్ర. మల్లికార్జున. అశోక్. కుళ్లాయి. హనుమంతు. తిప్పయ్య.తదితరులు పాల్గొన్నారు

### అంబేద్కర్ అందరివాడు. కొందరివాడు కాదు

## స్వయంకృషి,స్వీయ ప్రతిభకు

# నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్



### రాజ్యాంగ పరిరక్షణ

## నేటి మన కర్తవ్యం

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

### మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

**వేంపల్లె సూర్య వాస్తవం ఏప్రిల్ 14** రాజ్యాంగ పరిరక్షణ నేటి ప్రతి భారతీయుని కర్తవ్యం అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్,భారతరత్న, మహా మేధావి స్వర్గీయ అంబేద్కర్ స్వయంకృషి,స్వీయ ప్రతిభతో ఆ స్థాయికి చేరుకున్నారన్నారు. స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు,మాన్యుడు అసామాన్యుడు కాగలడని అంబేద్కర్ నిరూపించాడన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన కృషి చేశారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను ప్రోత్సహించాడు. అంబేద్కర్ అందరివాడు. కానీ దురదృష్టవశాత్తు కొందరు పని కట్టుకొని ఆయనను కొందరి వాడిగా చేస్తున్నారు.ఇది అంబేద్కర్ ప్రతిష్టను తగ్గించడమే అవుతుందని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం,సర్వసత్తాక దేశం అనబడే ఐదు స్తంభాల మీద, న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాలుగు దూలాల మీద అంబేద్కర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సౌధం నిర్మించబడింది. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రె స్ ప్రభుత్వాలు ఇన్నాళ్లు ఈ రాజ్యాంగ సౌధాన్ని కాపాడుతూ వచ్చాయి. కానీ దురదృష్టవశాత్తు ఇటీవల కాలంలో కేంద్రంలోని బిజెపి పాలనలో ఈ స్తంభాలు, దూలాలు బీటలు వారుతున్నాయి.ఇది ఇలాగే కొనసాగితే త్వరలో భారత రాజ్యాంగ సౌదం కూలిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ సాక్షిగా అంకితం, పునరంకితం కావలసిన సమయం ఆసన్నమైందని తులసిరెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపల్లి మండలా ధ్యక్షులు రామకృష్ణ,వేముల మండలాధ్యక్షులు వెంకటేష్, నాయకులు బద్రీనాథ్,వేమయ్య,రవీంద్రనాథ్ రెడ్డి, వేమ రాజా, వెంకటేష్,అమర్,ఉత్తన్న,వినయ్ తధీతరూలు పాల్గొన్నారు.

### పులివెందులలో పోలీసుల మెరుపు దాడి

# -15 కిలోల గంజాయి స్వాధీనం..

## 18 మంది నిందితుల అరెస్ట్..



110 లీటర్ల నాటు సారాయి పట్టివేత..
కదిరి రింగ్ రోడ్ వద్ద గంజాయి రవాణా అడ్డగింత..
గంజాయి కేసులో 10 మంది అరెస్ట్.
నాటు సారా కేసులో 8 మంది అదుపులోకి..
ప్రధాన నిందితుడు గొర్ల భారత్ యాదవ్‌కు పాత కేసుల లింక్.
జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ గంజాయి వ్యాపారం ..
వ నేరాలకు పాల్పడే వారి ఆస్తులు స్వాధీనం చేసుకుంటాం
డ్రగ్స్, నాటు సారాయిపై కఠిన చర్యలు కొనసాగుతాయి..
పట్టుబడ్డ వారిని రిమాండ్‌కు తరలింపు.
పులివెందుల అర్బన్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్.

**జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

**పులివెందుల సూర్య వాస్తవం క్రైమ్ ఏప్రిల్ 14** పులివెందులలో పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించారు. గంజాయి మరియు నాటు సారాయి అక్రమ రవాణాపై దాడులు చేసి మొత్తం 18 మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, పులివెందుల ఎస్ డి పి ఓ బి.మురళి ఆధ్వర్యంలో పులివెందుల అర్బన్ పోలీసులు ఈ ప్రత్యేక దాడులు చేపట్టారు. మంగళవారం ఉదయం కదిరి రింగ్ రోడ్ సమీపంలో గంజాయి రవాణా చేస్తున్న 10 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అదే సమయంలో పులివెందుల పట్టణంలో నాటు సారాయి అమ్ముతున్న మరో 8 మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మంగళవారం మీడియా కు తెలిపారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు.అరెస్టు చేసిన వారి వద్ద నుంచి 110 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు గొర్ల భరత్ యాదవ్‌కు పాత కేసులు ఉన్నట్లు, జైలు నుంచి విడుదలైన తర్వాత మళ్లీ ఈ వ్యాపారంలోకి దిగినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ నిందితులను రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. జిల్లాలో డ్రగ్స్, నాటు సారాయి అక్రమాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కఠినంగా హెచ్చరించారు. వ్యవస్థీకృత నేరాలకు( ఆర్గనైజ్డ్ క్రైమ్ )పాల్పడే వారి ఆస్తులు స్వాధీనం చేసుకుంటాం ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గ పేర్కొన్నారు.
ఆర్గనైజ్డ్ క్రైమ్ లో ప్రణాళిక ప్రకారం నేరం చేసి సంపాదించిన వారు, నేరంలో పాల్గొన్న వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు సీరియస్ గా పరిగణించి కఠిన శిక్ష విధించేలా చట్టంలో పొందు పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళి నాయక్ అర్బన్ సీఐ శ్రీరాం ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటం తో విద్యార్థుల భారీ ర్యాలీ

### ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### తరాలు మారినా చెరగని సంతకం. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

### ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణం లోని పాత సత్రం పాఠశాలలో పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే నిర్వహిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ నందు రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వెంకట నారాయణ, విజయానందన్ రెడ్డి, సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉచిత కోచింగ్ విద్యార్థులు పాత సత్రం పాఠశాల నుండి పూల అంగళ్ళ కూడలి వరకు అంబేద్కర్ చిత్ర పటం తో ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేతగా ఆయన సేవలు అపారమైనవి. సమానత్వం, విద్య, దళితుల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం ఇప్పటికీ అందరికీ ప్రేరణగా నిలుస్తోంది.ఆయన పేరు వినగానే మనకు రాజ్యాంగం, సమానత్వం, న్యాయం అనే మాటలు గుర్తుకు వస్తాయి. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు, ఒక ఆలోచన, ఒక మార్గం, ఒక ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం బృందం ఉచిత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### నవభారత నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్

## యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయం



**పులివెందుల సూర్య వాస్తవం ఏప్రిల్ 14:** నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శమని మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల పట్టణ పరిధిలోని పాత ఆర్టీసీ ఆర్టీసీ బస్ స్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ, కో ఆప్షన్ చంద్రమౌళి, కోలా భాస్కర్, బ్యాటరీ ప్రసాద్,లచేతులమీదుగా నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలు స్వేచ్ఛయుతవాతావరణంలోజీవిస్తున్నారంటే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయామని అన్నారు. లినవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు.. నిదర్శనం అన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న మహనీయల గురించి ఎన్ని రోజులు ప్రశంశించుకున్నా



తరగనిది. డా.బి.ఆర్.అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అన్నారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకోళ్ళభాస్కర్.రామయ్యగారి క్రిష్ణ మూర్తి. సూరి ,అగ్రహారం రవి.అంబకపల్లె అంజి వేప చెట్టు గోపాల్. చాగలేటి అర్జున్.బోడొల్ల కిషోర్ సుధాకర్.ముస్కిన్ వల్లి, కనక, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుందాం

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ శ్రీ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ గారు పాల్గొని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించారు. ఈ సందర్భంగా ఎస్.పి గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు పునాది వేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్ , రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ 135జయంతి



**పామిడి రూరల్ -సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో జి కొట్టాల గ్రామంలో దళితుల ఆశాజ్యోతి ఆరాధ్య దైవమైనటువంటి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్వో షర్మిల, విగ్రహ కమిటీ చైర్మన్ కోయిలదిన్నె శంకర ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎంపీడీవో స్పెషలాఫీసర్,పంచాయతీ సెక్రెటరీ,సచివాలయం సిబ్బంది ఐక మాదిగ సంఘం వెంకటేష్, సిపిఎం పార్టీ నాయకుడు మల్లేష్,కోయలదిన్నె లక్ష్మన్న,కోయిలదిన్నె చలపతి,కోయలదిన్నె జయరాముడు కోయిలదిన్నె సూర్యనారాయణ, డప్పు కళాకారులు అందరూ కలిసి 135 వ జయంతి ఊరేగింపు కార్యక్రమము అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయడం జరిగింది.

## ఆయుర్వేద మజ్జిగ పంపిణీ

**హైదరాబాద్ సూర్య వాస్తవం :** జీవనోపాధికై వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా బస్సుల్లో, ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రజలకు, డ్రైవర్లకు, తోపుడు బళ్ల చిరు వ్యాపారులకు రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ జయంతి సందర్భంగాస్వచ్ఛంద సంస్థ నవ సేవా సంకల్ప ఆధ్వర్యంలో, సర్దార్ పటేల్ పార్క్ వాక్ మేట్స్ సహకారంతో భాగ్యలక్ష్మి కాలనీ కూడలివద్ద దాదాపు ఐదు వేల మందికి ఆయుర్వేద మజ్జిగ వితరణ జరిగింది. ఈ స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో నవ సేవా సంకల్ప చైర్మన్ మణి, సభ్యులు అజార్, మహేష్, సీనియర్ పాత్రికేయుడు తిప్పరాజు రమేష్ బాబు, వాక్ మేట్స్ రేణికుంట భాస్కర్, విష్ణు, రవి, హర్ష కుమార్, సుధా రామకృష్ణ, ఆంజనేయులు, ప్రసాద్, ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మాదిరెడ్డి పెంటా రెడ్డి, తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ అధ్యక్షుడు ప్రభుజి, ప్రధాన కార్యదర్శి రఘు సతీష్ కుమార్, సభ్యులు శ్రీనివాస రావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాబోధి పాఠశాలలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** అల్వాల్‌లోని మహాబోధి పాఠశాలలో –డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ విద్యా నిధి ట్రస్ట్ ట్రస్టీలు డా. ఎం. సురేష్ బాబు మరియు డా. జె. సుధీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ఇన్‌చార్జ్ శ్రీ జి. రాము, ప్రిన్సిపాల్ భావాని మరియు బోధన, బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయనకు ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. ఎం. సురేష్ బాబు, డా. అంబేద్కర్‌ను గొప్ప నాయకుడిగా అభివర్ణిస్తూ, ఆయన ఆలోచనలు ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమాన్ని ఇప్పటికీ ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. "గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటం ఒక్కరోజులో ఏర్పడింది కాదు; దశాబ్దాల పాటు సాగిన సామాజిక సంస్కరణలు, రాజకీయ చైతన్యం, భావజాల మార్పుల ద్వారా



అభివృద్ధి చెందింది" అని తెలిపారు. డా. జె. సుధీర్ తన ప్రసంగంలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించి, దానిని రూపుదిద్దడంలో డా. అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆలోచనలు సమాజాన్ని చైతన్యపరిచే శక్తిగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు కూడా ప్రసంగించి, అంబేద్కర్ జీవితం, సిద్ధాంతాలు మరియు వాటి ప్రస్తుత ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చివరగా, అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం, విద్య మరియు సామాజిక సౌహార్దాన్ని పాటించేందుకు పాఠశాల కుటుంబం కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

## అంబేద్కర్ కు తహశీల్దార్ ఘన నివాళి



**మైదుకూరు సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు తహసిల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మంగళవారం మండల తహసిల్దార్ రాజసింహ నరేంద్ర సిబ్బంది ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మైదుకూరు మండలం నంద్యాల పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో తహసీల్దార్ నరేంద్ర బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విశ్వనాధపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్ఫూర్తితోనే ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నట్టు వివరించారు.

## ప్రజల బ్రతుకుల్లో వెలుగు నింపిన సూరీడు అంబేద్కర్



**కుప్పం సూర్య వాస్తవం:** ప్రజల బ్రతుకుల్లో వెలుగు నింపిన సూరీడు అంబేద్కర్ అని జనసేన పార్టీ నేతలు కొనియాడారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కుప్పం జనసేన పార్టీ ఇంచార్జి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కుప్పం జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కుప్పం ఆర్టీసీ కూడలి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ గారి ఆశయాలు అయిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ సమాజానికి మార్గదర్శకాలని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుల,మృతి,వర్గ,వర్ణ విభేదాలు లేని సమాజ స్థాపన కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి

## ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14 సూర్య వాస్తవం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో ఉన్న పాండురంగ స్వామి దేవస్థానం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు,దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయన దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తలారి రమేష్, బోనం గురివి రెడ్డి, ఎర్రన్న, డేవిడ్, యేసోబ్, బాలయ్య, సుబ్బరాయుడు రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా, అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె సూర్య వాస్తవం ఏప్రిల్ 14:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక నాల్గు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే మహిళల చదువు, హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలకు అణుగుణంగా ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, వీరభద్ర, వేమకుమార్, మహమ్మద్, దక్కారమేష్,పూలబక్షు, మాబుషరీఫ, గిరి, కొండయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

### బి ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన మహబూబ్ బాషా



**అనంతపురం - సూర్య వాస్తవం :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళలతో కలిసి ఐఎంఎం మహబూబ్ బాషా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఎం మహబూబ్ బాషా మాట్లాడుతూ..... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఆయన సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా, దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. కొనియాడారు

## మదనపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### -మదనపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డి సాహెబ్



**మదనపల్లి-సూర్య వాస్తవం:** నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భాతర రాజ్యాంగ రూపశిల్పిగా, సమానత్వమే ఊపిరిగా ప్రపంచ దేశాల ప్రజల హృదయాలను గెలుచుకున్న గొప్ప వ్యక్తి అని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.రెడ్డీ సాహెబ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎందరో జీవితాలలో మార్పునకు స్ఫూర్తి ప్రదాత, డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదనపల్లె ఆర్టీసీ బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పని చేద్దామని నినాదాలు చేశారు. అనంతరం రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహనీయునికి స్మరించుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జయంతి జరుపుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అని ఆయన చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ దార్శనికుడుగా పేరుపొందిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించిన గొప్ప మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాజీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి శరత్ కుమార్ రెడ్డి, టౌన్ మాజీ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, నిమ్మనపల్లి మండల మాజీ బీసీ అధ్యక్షులు ఆర్ నాగరాజు, మదనపల్లి పట్టణ మాజీ సెక్రెటరీ మహమ్మద్ అలీ, జిల్లా మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సోమశేఖర్, మదనపల్లి టౌన్ మాజీ బీసీ ఉపాధ్యక్షులు పాలేటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ నాయక్, సమీర్, వెంకటరమణ, భయారెడ్డి, సమీవుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆహార సాంకేతిక కళాశాలలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమం"



**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం:** పులివెందుల లోని ఆహార సాంకేతిక కళాశాలలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం" మంగళవారం ఏప్రిల్ 14 న జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన లేకుండా దేశ ప్రగతి సాధ్యపడదని అంబేద్కర్ గారు విశ్వసించారన్నారు. ఏప్రిల్ 14వ తేదీని దేశవ్యాప్తంగా భారతరత్న డాక్టర్ అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటున్నామని తెలిపి,భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థులు సవివరంగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ జాకీర్ భాషా, కె. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పరిపాలన భవనంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ , వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ హ్యూమానిటీస్ అండ్ సోషియల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎం. సాంబయ్య మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛలకు పునాది వేసిన మహామేధావి, నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు. సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని సక్రమ మార్గంలో నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వక్తలు పేర్కొన్నారు. తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించారు.రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు అపూర్వమని, చదువు ద్వారా చైతన్యాన్ని, రాజ్యాంగం ద్వారా హక్కులను, మానవత్వాన్ని అందించిన మహానాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం డా"బి. ఆర్. అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ సి.ముని కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేసి, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించారని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు అపారమని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా చట్టాలను రూపొందించారని వివరించారు. సమాజంలో మహిళల హక్కుల పరిరక్షణకు కూడా విశేషంగా కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**పెనుకొండ, సూర్య వాస్తవం: పెనుకొండ** ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పెనుకొండ, రొద్దం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ ధనలక్ష్మీ తెలిపారు. మొత్తం 16 పోస్టులు ఖాళీగా ఉండగా, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. మండలాల వారీగా ఖాళీ ఉన్న పోస్టులు, ఏ క్యాటగిరికి రిజర్వ్ చేశారన్న వివరాలు ఇలా.. పెనుకొండ మండలంలోని బొజ్జిరెడ్డిపల్లి-ఓసీ, దుద్దేబండ-బీసీ-ఏ, గొల్లపల్లి-ఓసీ, ఎర్రమంచి ఎస్సీ-ఎస్సీ-గ్రూప్-1, సాతార్లపల్లి-ఓసీ, కొండంపల్లి-ఎస్టీ, దర్గాపేట మినీ-ఓసీ, మావటూరు మినీ-బీసీ-బీకి రిజర్వ్ చేసినట్లు తెలిపారు. రొద్దం మండలంలోని ఎల్.తిమ్మాపురం-ఓసీ, కంబాలపల్లి-బీసీ-బీ, బొక్సంపల్లి-ఓసీ, వైటీ రెడ్డిపల్లి- ఓసీ, చిన్నగువ్వలపల్లి-ఓసీ-పీహెచ్, కనుమర-ఓసీ, ఆర్.లోచెర్ల-ఎస్సీ-గ్రూప్-2, కంచినముద్రం-ఓసీ రిజర్వ్ చేసినట్లు సీడీపీఓ ధనలక్ష్మీ తెలిపారు. పదో తరగతి పాసై, వివాహితులైన అభ్యర్థులే అర్హులన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు



**పులివెందుల సూర్య వాస్తవం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు ఆయన్ని ఒక పార్టీకి పరిమితం చేయొద్దు అని,రాజ్యాంగ నిర్మాతకు రాజకీయ రంగులు పులమడం సరికాదు కాదని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడానికి ఇక్కడికి రావడం జరిగింది. అంబేద్కర్ గురించి చెప్పాలంటే 75 ఏళ్ల క్రితమే భారతదేశ చట్టాలు, రాజ్యాంగం ఏ విధంగా ఉండాలి, ప్రజలకు పూర్తి స్వేచ్ఛ, భరోసా ఎలా లభిస్తుందో ఊహించి ఎప్పటికీ ఇబ్బంది లేని విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు ఎంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో బతుకుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ ఆయన ఆలోచన విధానాన్ని, ఆశయాలను భవిష్యత్తు తరాలు కూడా అనుసరించాలని కోరుకుంటున్నాను. ?అయితే ఇక్కడ పోలీసులకు, అధికారులకు మేము ఒక విన్నపం చేస్తున్నాం. చిన్న చిన్న విషయాలే పెద్ద వివాదాలకు దారితీసే అవకాశం ఉంటుంది. అంబేద్కర్ దేశానికి సంబంధించిన వ్యక్తి, ఏదో ఒక పార్టీకి చెందిన వారు కాదు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ఆయన విగ్రహం చుట్టూ పార్టీ ఫ్లెక్సీలు కట్టడం, జగన్ మరియు అవినాష్ రెడ్డి ఫోటోలు పెట్టడం సరైన పద్ధతి కాదు. దీనివల్ల మా కార్యకర్తలు ఆగ్రహానికి లోనై ఆ ఫ్లెక్సీలు తొలగిస్తే అది అనవసరమైన ఘర్షణలకు దారి తీస్తుంది.?అంబేద్కర్ జయంతి రోజున అందరూ వచ్చి నివాళులర్పించేలా ఉండాలి కానీ, ఇలా పార్టీ రంగులు పులమడం సరికాదు. పోలీసు, మున్సిపల్ అధికారులు ఇటువంటి విషయాల్లో జోక్యం చేసుకుని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి. వైఎస్సార్సీపీ నాయకులు కూడా తమ అనుచరులకు ఈ విషయాలను వివరించి శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరుతున్నాను రాజ్యాం గ నిర్మాతకు రాజకీయ రంగులు పులమడం సరికాదు అంబేద్కర్ అందరివాడు, ఆయన్ని ఒక పార్టీకి పరిమితం చేయొద్దు బీటెక్ రవి సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందులలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్నడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ అంబేద్కర్ గురించి చెప్పాలంటే 75 ఏళ్ల క్రితమే భారతదేశ చట్టాలు, రాజ్యాంగం ఏ విధంగా ఉండాలి, ప్రజలకు పూర్తి స్వేచ్ఛ, భరోసా ఎలా లభిస్తుందో ఊహించి ఎప్పటికీ ఇబ్బంది లేని విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు ఎంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో బతుకుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ ఆయన ఆలోచన విధానాన్ని, ఆశయాలను భవిష్యత్తు తరాలు కూడా అనుసరించాలని కోరుకుంటున్నాను. తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణానికి మార్గదర్శి అంబేడ్కర్

- టీడీపీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూరపాటి శంకర్‌రెడ్డి
- పిచ్చాటూరులో ఘనంగా డా.బి.ఆర్. అంబడ్కర్ జయంతి





**పిచ్చాటూరు, సూర్య వాస్తవం:** భారత రాజ్యాంగ శిల్పి డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సమ సమాజ నిర్మాణానికి మార్గదర్శి అని టీడీపీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూరపాటి శంకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పిచ్చాటూరులో భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బీఆర్.అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా సమ సమాజ పండుగగా భావించాలన్నారు. దేశ నిర్మాణంలో పౌరులు, కార్మికులు, రైతులు, మహిళలు, పీడిత వర్గాల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ కృషి అపారమని కొనియాడారు. పిచ్చాటూరు పీఏసీఎస్ ఛైర్మన్ జయచంద్రనాయుడు మాట్లాడుతూ కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలను బలోపేతం చేస్తూ ప్రతిఒక్కరికీ న్యాయం కలిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతో భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. అంబేద్కర్ అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజలను చైతన్య మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు. స్పష్టమైన ప్రణాళికతో దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసిన నాయకుడని అభివర్ణించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సతీష్ నాయుడు, సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, దళిత నాయకుడు కె.కె.రజని, నాయకులు చిన్న రాయల్, రవి రాయల్, ఎండీ కుమార్, రామాపురం రవి, రమేష్‌యాదవ్, కృష్ణమరాజు, సుధాకర్, రమేష్, ఏసయ్య, వల్లరసన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటలో నడుద్దాం

**వై నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ ఛైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**






**కర్నూల్ -సూర్య వాస్తవం:** కర్నూలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు మరియు టిడిపి నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం. ప్యాపిలి పట్టణం నందు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారి అధ్యక్షతన డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి, ఎస్ సి నాయకులు వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, మరియు అణగారిన వర్గాల ఆశాజ్యోతి.'బాబాసాహెబ్' గా సుపరిచితులైన ఆయన, బాల్యంలో కుల వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ జీవితాంతం అంటరానితనం నిర్మూలన కోసం పోరాడారు. దళిత వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం కృషి చేశారు. అంటరానితనం, కుల వివక్షపై జీవితాంతం పోరాడారు. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా సేవలందించిన ఆయన, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసి. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు.భారతదేశంలో కార్మికుల పని గంటలను రోజుకు 14 గంటల నుంచి 8 గంటలకు తగ్గించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు.మహిళలకు ఆస్తి హక్కు మరియు విడాకుల హక్కు కల్పించే హిందూ కోడ్ బిల్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఆ బిల్లు ఆమోదం పొందకపోవడంతో ఆయన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారుని అయన అయన వేసిన అడుగు జాడల్లో అందరం కలిసి నడుద్దాం అని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో దళితులకు అమూల్యమైన సేవలు అందించిన సీనియర్ దళిత నాయకులు ఆర్. సి మద్దిలేటి, బాల రంగన్న, మనోహర్, మహీంద్రా మరియు చిన్న ఓబులేసులకు మెమంటో అందజేసి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# బిటెక్ రవి దళితులను కించపరిచి మాట్లాడలేదు

## టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మిద్దె మురళి



**తొండూరు సూర్య వాస్తవం:** పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఎక్కడా కూడా దళితులను కించపరిచేలా మాట్లాడలేదు. పడగొట్టిన బస్ స్టాండ్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం పబ్లిక్ ప్లేస్‌లో ఉంది, అది అందరి సొత్తు. అని టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మిద్దె మురళి పేర్కొన్నారు .వైసీపీ నాయకులు బీటెక్ రవి మీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు మిద్దె మురళి మాట్లాడుతూ బీటెక్ రవి దళితులను కించపరిచే వ్యక్తి అయితే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని ఎన్నికల ప్రచార భాగంలో పులివెందులకు పిలిపించి వారికి ఘనంగా సన్మానం చేసి దళిత బహిరంగ సభను విజయవంతం చేసిన ఘనత బీటెక్ రవిదే, గతంలో మీరు ఎమ్మా ర్పీఎస్ నాయకులము అని చెప్పుకునే మీరు మందకృష్ణ మాదిగ పులివెందులకు వచ్చినప్పుడు పులివెందులలో ఎస్సీ నాయకులమని చెప్పుకునే ఏ ఒక్క ఎస్సీ సభ్యులు అయినా వచ్చారా , ఇంకా రెండవది రెడ్ బుక్ రాజ్యాంగం అంటున్నారు గత ప్రభుత్వంలో దళితుల మీద జరిగిన దాడులు గురించి ఏనాడు మాట్లాడను మీరు బీటెక్ రవిగురించిమాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. పెద్దకూడల దళిత మహిళ అతికిరాతికంగా చంప పంపబడింది,అంకాలమ్మగూడూరులో ఒక దళితుడు చనిపోయారు అప్పుడు మీరు మాట్లాడలేదు దళిత డాక్టర్ సుధాకర్ ను చంపినప్పుడు అలాగే దళిత యువకుడిని శిరోమండనం చేసినప్పుడు అసైన్మెంట్ కమిటీలో ఎస్సీలకు భూములు రానప్పుడు ఎవరు ఏం మాట్లాడలేదు దళితులు ఏమేమి కోల్పోతున్నారో వాటి గురించి మాట్లాడితే బాగుంటుంది అని వారు అన్నారు.మా కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నారా లోకేష్ మా ఇన్చార్జ్ బీటెక్ రవి బీసీలను దళితులను ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకువెళ్లడమే మా పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు

# ఘనంగా అగ్నిమాపక దినోత్సవం





**వేంపల్లె సూర్య వాస్తవం:** వేంపల్లె అగ్నిమాపక కేంద్రం అధికారి శివరామిరెడ్డి అధ్యక్షతన జాతీయ అగ్నిమాపక దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. 1944 ఏప్రిల్ 14వ తేదీన విధి నిర్వహణలో ముంబై నౌకాశ్రయంలో జరిగిన భారీ పేలుడులో అగ్నిప్రమాదంలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది సంస్మరణార్థం భారత ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీని జాతీయ అగ్నిమాపక దినోత్సవం గా ప్రకటించిందని శివరాం రెడ్డి అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ నింగి, నేల, నీరు,నిప్పు,వాయువు ఈ ఐదింటిని పంచభూతాలు అంటారని అందులో నిప్పు లేక అగ్ని ఒకటి అని అన్నారు. అగ్నిని అదుపులో ఉంచుకుంటే వరం,అదుపుతప్పితే శాపం అన్నారు . వంట చేసుకోవడానికి ,నీటిని వేడి చేసుకోవడానికి, కాంతి కోసం, లోహాలను కరిగించడానికి ,యంత్రాలను నడపడానికి ,హోమాలు నిర్వహించడానికి, శవ దహనానికి ఇలా అనేక విధాలుగా అగ్ని లేక నిప్పు అవసరం ఉంటుంది.కానీ అదే సమయంలో అజాగ్రత్త వహిస్తే, అదుపు తప్పితే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. గతంలో ఎండాకాలంలో తరచుగా వాములు కాలిపోవడం, గుడిసెలు కాలిపోవడం జరిగేదని, అగ్నిమాపక కేంద్రాల అవసరం వాటికోసం ఉండేదని అన్నారు.కానీ ఇటీవల కాలంలో గుడిసెలు, వాములు అగ్నికి ఆహుతి కావడం తగ్గిపోయా యి.కానీ అరటి తోటలు,మామిడి తోటలు అగ్నికి ఆహుతి కావడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లల్లో, వంటగదుల్లో , కర్మాగారాల్లో పాఠశాలల్లో,ఆసుపత్రుల లో,షాపింగ్ మాల్స్ లో,గోడౌన్లలో, గిడ్డంగులలో, బస్సుల్లో అగ్నిప్రమాదాలు సంభవించడం ఎక్కువైందని అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాల్లో చాలా వాటిని నివారించ వచ్చని తులసి రెడ్డి అన్నారు. దీనికి ప్రజల్లో అవగాహన అవసరం. అందుకోసమే అగ్నిమాపక దినోత్సవాన్ని ఒకరోజు కాకుండా ఒక వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలను జరపాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది . మొదటి రోజున అమరవీరు లకు నివాళు లర్పించడం, రెండవ రోజున కూడళ్లలో, మూడవ రోజున అపార్ట్ మెంటుల్లో, నాలుగో రోజున విద్యాసంస్థల్లో,5వ రోజున ఎల్పిజి గోడౌన్లలో,ఆరవ రోజున ఆసుపత్రులలో,ఏడవ రోజున వర్క్ షాప్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. వేంపల్లె అగ్నిమాపక సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం పట్ల తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, శ్లోకా పాఠశాల కరెస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మంగే), కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,చాగలేటి వెంకటేశు నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు ఆలయాలు

### పదకొండు వందల పదకొండు మంది విద్యార్థులకు 11గంటల11నిమిషాలకు

### గ్రంథాలయంలో శాశ్వత సభ్యత్వం కల్పించడం స్ఫూర్తి దాయకం

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14 సూర్య వాస్తవం :** గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు ఆలయాలని,చిన్నప్పుడు మా అమ్మ నాకు గ్రంథాలయాన్ని పరిచయం చేసిందని గ్రంథాలయాలకు వెళ్లి పాఠకుడిగా మారటంవల్లనే ఈ ఉద్యోగానికి తాను ఎంపికయ్యానని ప్రొద్దుటూరు ఎ.యస్.పి.విభుకృష్ణ పేర్కొన్నారు.11వందల 11మంది విద్యార్థిని విద్యార్థులకు 55,550రూపాయలు గ్రంథాలయ సభ్యత్వ రుసుము చెల్లించి గ్రంథాలయంలో శాశ్వత సభ్యత్వం కల్పిస్తున్న సందర్భంగా ఈనెల 14 న మంగళవారం ఉదయం రెడ్ల కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిని పెంచే కథల పుస్తకాలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన సమాచారం అందించే గ్రంథాలు,ఎందరో స్ఫూర్తి ప్రదాతల జీవిత చరిత్రలు గ్రంథాలయాల్లో లభిస్తాయని, వాటిని చదివి జ్ఞానాన్ని పొందవచ్చని అభిప్రాయపడ్డారు. వందలమంది విద్యార్థులకు శాశ్వత సభ్యత్వం కల్పించడం స్ఫూర్తి దాయకమని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గజ్జల వెంకటేశ్వరరెడ్డిని ఆయన అభినందించారు. కడప జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భాను ప్రకాష్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, విలువలను. దేశభక్తిని, జ్ఞానాన్ని పెంచే గ్రంథాలు లభిస్తాయని, వెంకటేశ్వరరెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉన్నతమైనదని,గజ్జల వెంకటేశ్వరరెడ్డి కల్పించిన శాశ్వత సభ్యత్వం అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని అభిప్రాయ పడ్డారు.కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత డి.కె.చదువులబాబు మాట్లాడుతూ గ్రంథాలయం లో ఎందరో మహానుభావుల జ్ఞాన సంపద పుస్తకాల రూపంలో ఉంటుందని. ఒక నిశ్శబ్దమైనటువంటి జ్ఞానబండా గారం గ్రంథాల యమని, లోక జ్ఞానాన్ని, మంచి చెడు విచక్షణ శక్తి ని,పెంచి,.మన జీవన ప్రయాణంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలో,ఏవిలువలతో సమాజంలో జీవించాలో పుస్తకాలు నేర్పుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గజ్జల వెంకటేశ్వరరెడ్డి ని అభినందించారు. ప్రముఖ అడ్వకేట్ మార్తల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు అద్భుతమైన, ఉపయుక్తమైన వనరులని,మంచి పుస్తకాలతో స్నేహం చేసిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అమెరికాలో నివాసం ఉంటున్న మూల శ్రీకాంత్ రెడ్డి, సుమంత్ రెడ్డి సోదరులు తనకు సహకరించారని,అలాగే రెడ్ల కళ్యాణ మండపం పాలకమండలి సభ్యులు, సిబిఐటి చైర్మన్ వి.జయ చంద్రారెడ్డి రాయలసీమ ఆర్ ఎఫ్ ఓ మంచాల భూపాల్ రెడ్డి, ఈటీవీ భాస్కర్, సోమిశెట్టి బాల



మురళీనాథరెడ్డి, కల్లూరు గండ్లూరు శ్రీధర శర్మ, రాణి తిరుమల దేవి కళాశాల కరస్పాండెంట్ లకోజి తరుణేందు కుమార్, సుంకు కిషోర్ ల సౌజన్యం తో గ్రంథాలయ అధికారిణి తిరుపతమ్మ,వ్యాఖ్యాతలు ప్రభు కుమార్, కోనేటి సుధాకర్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుల సంపూర్ణ సహకారంతో సిబిఐటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి నాగార్జున ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, నోవా రోటరాక్టర్స్ సానాల ఫణీంద్ర కుమార్, డీకే రవీంద్ర, గుర్రం శ్రీకాంత్, వెంకటస్వామి, బాబ్జి, ప్రతాపుడు,సహకారం అందించారని పేర్కొన్నారు.పదకొండు వందల పదకొండు మంది విద్యార్థులకు 11గంటల11నిమిషాలకు గ్రంథాలయ శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.

# లారీ-బైక్ ఢీకొని యువకుడి మృతి

### అంబులెన్స్ సకాలంలో అందక ప్రాణాలు కోల్పోయిన వైనం



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణ శివార్లలోని రింగ్ రోడ్డులో గల శ్రీ రంగనాథ స్వామి ఆలయం సమీపంలో వేగంగా వచ్చిన లారీ,ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న పృథ్వి అనే వ్యక్తిని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు పృథ్వి తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయాడు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే అంబులెన్స్ సర్వీస్ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర జాప్యం జరిగింది.తీవ్ర గాయాలతో ప్రాణాల కోసం పోరాడిన ఆ యువకుడు, అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అంబులెన్స్ సేవలు సకాలంలో అందకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం మరియు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అగ్ని మాపక సిబ్బంది కి సన్మానించిన వాసవి క్లబ్ వనిత




**ప్రొద్దుటూరు సూర్య వాస్తవం:** జాతీయ అగ్నిమాపక దళ దినోత్సవం సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ వనిత న్యూ ప్రొద్దుటూరు వారు కడప డిస్టిక్ గవర్నర్ వివిఎన్ 3, కెసిజిఎఫ్ అనుమల వేణుగోపాల్ శెట్టి సమక్షంలో వనిత క్లబ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి రమాదేవి,సెక్రెటరీ లేపూరి సునీత, ట్రెజరర్ నగరూరి సుజాత వాసవి లయన్స్ కలిసి అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పాలగిరి బస్వి రెడ్డి ని, వారి సిబ్బందిని వారి సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. గవర్నర్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ తమ సేవలను




తెలియజేశారు. క్లబ్ మెంబర్స్ ని మంచిగా రిసీవింగ్ చేసుకొని చల్లని మజ్జిగ పానీయడం పంచడం జరిగింది. వారికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. వాసవి క్లబ్ వనిత న్యూ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ గంగిశెట్టి రమాదేవి మాట్లాడుతూ అగ్ని మాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అగ్ని ప్రమాద సమయంలో ఎంతో ధైర్యాన్ని ప్రదర్శిస్తారని కొనియాడారు. అంకిత భావంతో పని చేసే శాఖలలో అగ్ని మాపక దళం ను మొదటిదిగా అభివర్ణించారు

# సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### సీఐ టి.నరసింహులు





**వేంపల్లె సూర్య వాస్తవం:** సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం సీఐ నరసింహులు తన సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఎద్దులకొండ ఏరియా, అలిరెడ్డిపల్లి వంతెన, తువ్వపల్లె రహదారి వెంట డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి, జూదం, తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేంపల్లె పట్టణ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ టి.నరసింహులు సూచించారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

## రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు - బహుముఖ ప్రజ్ఞాశాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం మదనపల్లిలోని శేష సాయి కళ్యాణ మండపంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష, ఇన్‌చార్జ్ డిఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని డా.బిఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని ఒకే వర్గానికి చెందిన నాయకుడిగా చూడడం సరైంది కాదని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను స్థాపించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు మాత్రమే కాకుండా మహిళలు, కార్మికులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా విస్తృతమైన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు.మహిళలకు స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజునుంచే ఓటు హక్కు కల్పించడం అంబేద్కర్ గారి దూరదృష్టికి నిదర్శనమని, సమాన పనికి సమాన వేతనం, విద్యా అవకాశాలు, ఉద్యోగాల్లో సమానత్వం వంటి అంశాలు మహిళా సాధికారతకు బలమైన పునాది వేశాయని అన్నారు. కనీస వేతనాల చట్టం, కార్మిక హక్కులు వంటి అనేక సంస్కరణలు ఆయన దూరదృష్టిని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా నిలిచిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు షాజహాన్ భాష మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కృషిని స్మరించుకోవడం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని అన్నారు. ఆయన అడుగుజాడలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి పనిచేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మరియు డిఆర్డిఏ సంయుక్తంగా పీఎం అజయ్ పథకం కింద 25 మంది లబ్ధిదారులకు రూ.27 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఏం. పర్వీన్ తాజ్, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన, మదనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జి.శివరాం, రాష్ట్ర మాల మహానాడు ప్రెసిడెంట్ వై. సుదర్శనం, డివిఎంసి మెంబర్లు పి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఎస్. రామకృష్ణ, జి.వెంకటరమణ, బాస్ పి.టి.యం.శివప్రసాద్, ఏం.ఆర్.పి.ఎస్.నరేంద్ర, బహుజన సేన చందు, ఎస్సీ ఎస్టీ నాయకులు బొజ్జప్ప, దివాకర్, పోతపోలు రెడ్డప్ప, పి.వెంకటరమణ , దళిత సంఘర్షణ సంస్థ చిన్నప్ప, బి.రమణ వివిధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పాలిట 'అపర సంజీవని'.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్!

### మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ సెక్రటరీ మాచనూరు రాఘవయ్య.




**మైదుకూరు-సూర్య వాస్తవం :** పట్టణంలోని కడపరోడ్డులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత సామాజక న్యాయ పితామహుడు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారని మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అసోసియేషన్ సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబులు తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాచనూరు రాఘవయ్య మాట్లాడుతూ 8 గంటల పని,ప్రసూతి సెలవులు,జ్యూఖీ భరోసా,వైద్య సదుపాయం,కనీస వేతనం, సమానత్వం,సెలవుల హక్కు,ఉపాధి కేంద్రాలు,రాజ్యాంగ రక్షణ, చదువుకో పోరాడు, సంఘటితమవ్వు,

ఉద్యోగుల గొంతుక, భారత రాజ్యాంగ నిర్మాత,సామాజక న్యాయ పితామహుడు, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సమానత్వానికి మార్గదర్శి, న్యాయానికి ప్రతీక, అందకారంలో వెలుగు నింపిన వాడని, విద్యతో మార్పు తీసుకొచ్చారని రాఘవయ్య ఈ జయంతి సందర్భంగా గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను మన జీవనంలో ఆచరించాలన్నారు.కోశాధికారి లక్కినేని బాబు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందటం అంతే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని పౌరుని నైతికాబివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాలు బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, రాజన్న , పెంచల్ రెడ్డి, గురు ప్రసాద్, సుజాత, పద్మావతి, లక్ష్మీ , అంజనీ దేవి,సంయుక్త కార్యదర్శులు రామ గుప్తా, తులసమ్మ ,జనార్ధనరావు ,సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకుడు బాల సుబ్బయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది యం. శ్రీనివాస కల్యాణ్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎలిషమ్మ, ఎన్జీ ఓ కార్య వర్గ సభ్యులు,, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు




**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం:** లోకా సమస్త హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో, సంస్థ ఫౌండర్ చైర్మెన్ జి.పీ. నరసింహులు సూచనల మేరకు రాయలసీమ చైర్మెన్ సి. శ్రీనివాసులు నాయకత్వంలో పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద సుమారు 150 మందికి అల్పాహారం పంపిణీ చేయడంతో పాటు పేదలకు సేవలు అందించారు. వేడికాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ చైర్మెన్ సి. శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఏపీ స్టేట్ చైర్మెన్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు యువతకు దిశానిర్దేశం చేస్తాయని, సమాజ నిర్మాణంలో ఆయన సిద్ధాంతాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏపీ రాష్ట్ర మహిళా విభాగం లీగల్ అడ్వైసర్ సివి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమని, మహిళలు ఆయన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.కడప జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ టి. శిల్ప మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలు సమాజంలో మార్పుకు దోహదపడతాయని చెప్పారు. జిల్లా జాయింట్ సెక్రటరీ జ్యోతి మాట్లాడుతూ సమాన హక్కుల సాధనలో అంబేద్కర్ చూపిన మార్గం అత్యంత ప్రాముఖ్యమైందని వివరించారు.ఈ కార్యక్రమంలో జ్యోతిక రెడ్డి, సుజాత, అరుణ, డి. శ్రీధర్, సుధీర్, పోసా సత్యనారాయణ జిల్లా అడ్వైసర్ ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.



## బి ఆర్ అంబేద్కర్ జయంతికి ఘన నివాళులు

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 136 జయంతి సందర్భంగా ఏపీ యన్ జి జి ఓస్ అధ్యక్షులు జె.రామసుబ్బయ్య యాదవ్ పాత బస్టాండ్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ దాదా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ఇచ్చిన రిజర్వేషన్ ూజ, ూు, దీజ వర్గాలకు ఒక గొప్ప అవకాశం దానిని సద్వినియోగించుకొని ఉద్యోగాలలో గొప్ప పదవులు పొందినారు. రాజకీయాలలో కూడా రిజర్వేషన్ కల్పించడం వలన పురుషులు,మహిళలు గొప్ప పదవులు పొందినారు.వారు చూపిన చొరవవలన మహిళలకు సమాన హక్కులు మరియు ఉద్యోగులకు శిశు రక్షణ సెలవులు వేతనం తో కూడిన విధంగా ఇవ్వడం జరిగింది.

### సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసిన్ ఆధ్వర్యంలో

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**సూర్య వాస్తవం - కదిరి ఏప్రిల్:** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కదిరి పట్టణంలోని సిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒక సేవా కార్యక్రమం నిర్వహించబడింది సిమ్స్ హాస్పిటల్ ఈ కార్యక్రమంలో ఎండి నిసార్ యాసిన్ ఆధ్వర్యంలో 235 మంది కదిరి పురపాలక పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మొదట అంబేద్కర్ కూడలిలోని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా నిసార్ యాసీన్ మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు అంబేద్కర్ గారు ఇచ్చిన ఎడ్యుకేట్ అగ్గి టెట్ ఆర్గనైజే అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, అంబేద్కర్ జయంతి రోజున ఇటువంటి గొప్ప కార్యక్రమం నిర్వహించినందుకు పలువురు నిస్సార్ యాసీన్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగ సమైక్య నాయకులు, రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, ఆనంద్, నాగేంద్రనాథ్ తిరుపాల్, శ్రీనివాసులు, నరసింహులు, నాయకులు బాబ్జాన్ సిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, మునిసిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీ నిర్వహించిన పోలీసులు

### ఎస్.ఐ.లు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్



**వేంపల్లె సూర్య వాస్తవం:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సైలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్లు హెచ్చరించారు. మంగళ వారం స్థానిక పట్టణంలోని రవి రెడ్డి పెట్రోల్ బంకు దగ్గర రికార్డ్స్ సరిగా లేని వాహనాలకు, లైసెన్స్ లేని వ్యక్తులకు, హెల్మెంట్ వాడని వ్యక్తులకు ఫైన్ విధించారు. అనంతరం ఎస్.ఐ.లు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ వాడాలి. హెల్మెట్ అనేది మీ జీవిత భద్రత ఈ హెల్మెట్ వాడకపోవడం వల్ల రోడ్డు యాక్సిడెంట్ రూపంలో ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి. కనుక ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి. లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడపాలి. లైసెన్స్ కానీ, వాహనాల పత్రాలు సరిగా లేకుంటే ఆ వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ వాహనాల తనిఖీ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనాథ్, వెంకటేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్

### పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లా బకష్ సీఎల్పీ



**రాయచోటి - సూర్య వాస్తవం:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గ మండల కేంద్రాల్లోని విగ్రహాలకు పూలమాలలు వేసి, 'జై భీమ్' నినాదాలతో నాయకులు, ప్రజలు నివాళులర్పించారు. అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లా బకష్ (సీఎల్పీ) పచ్చుడి ఒక సైన్యంలా రాయచోటి పట్టణంలోని పార్థ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కులమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం సమానత్వ దినోత్సవంగా కూడా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్, భారత రాజ్యాంగ రూపశిల్పి మరియు సంఘ సంస్కర్తఅన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు, యువతకు ఆయన ఆశయాలను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో నిర్మించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

## ఆర్టీసీ గ్యారేజ్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**పులివెందుల సూర్య వాస్తవం:** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం పులివెందుల ఏపీఎస్ ఆర్టీసీ గ్యారేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్, ఎస్సైఐ కులయప్ప, సిబ్బంది హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి అని,అన్నగారిన వర్గాలకు కాకుండా భారత దేశంలో కుల మత భేద వర్గ వర్ణ భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాంతరంగా ఓటు హక్కును కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి సి గుజ్జారమ్మ, సరస్వతి, లావణ్య, యూనియన్ నాయకులు ఎం ఎం రెడ్డి, యు ఆర్ సి రెడ్డి, సి పి రెడ్డి, ఎడిసి విసికె రెడ్డి, ఆర్ ఎం ఎస్ రెడ్డి, అసోసియేన్ నాయకులు డి వై రత్నం, నీలయ, మధు, ఎల్ ఆర్ ఆంజనేయులు, బిసి నాయకులు, వై వీరయ్య పివి నారాయణ ,చిన్నప్ప, రవి, పెయింటర్ దాసు, మధు, అధ్యక్షులు ,ఏ రామాంజనేయులు, మురళి, ఎం జీ రెడ్డి, కె ఆర్ మోహన్, విజిలెన్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )